


KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 207 | సోమవారం 13 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల : 05


# విస్తరిస్తున్న ప్రచండ వేసవి



- ముందే వస్తోంది.. నెమ్మదిగా వెళ్తోంది
- గత 60 ఏళ్లలో వేసవికాలం నిడివి 30 రోజులు పెరిగింది
- కొన్ని నగరాల్లో మరింత ఎక్కువగా పెరుగుతోంది
- బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయ తాజా పరిశోధనలో వెల్లడి

హైదరాబాద్/అమరావతి

వేసవి వేడి తీవ్రత పెరగటమే కాదు.. వేసవికాలం కూడా ఏటేటా పెరుగుతోంది. మాడు పగిలే ఎండల రోజులు ఏటేటా ముందుగానే ప్రారంభమై, ఆలస్యంగా ముగుస్తూ, మరింత తీవ్రంగా మారుతున్నా యి. వేసవి రోజుల సంఖ్య 1960 నాటి కంటే 2023 మధ్యలో సుమారు 30 రోజులు పెరి గిందని కెనడాలోని బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయం నిర్వహించిన తాజా పరిశోధనలో వెల్లడైంది. భూమధ్య రేఖ కు దగ్గరి దేశాల్లో 6 దశాబ్దాల క్రితంతో పోలిస్తే వేసవి కాలాలు ముందుగానే కాక మరింత ఆకస్మికంగా వస్తున్నాయని, ఎక్కు వ కాలం కొనసాగుతున్నాయని, వేడితీవ్రత ఏటేటా మరింత పెరుగుతోందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. వాతావరణంలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకోవటం వల్ల ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా మారే శారీరక సామర్థ్యాన్ని ఇది దెబ్బతీస్తోంది. ఈ తాజా అధ్యయనం వివరాలు 'ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. వేసవి రోజుల సంఖ్య తొలుత భూమిపై పెరిగాయి. ఆ తర్వాత సముద్రంలోనూ - మిగతా3లో



## దేశంలో ఒక తుక్డే-తుక్డే గ్యాంగ్ ఉంది

- సిలిగుధి కారిడార్‌ను విడదీస్తామని 'తుక్డే-తుక్డే' గ్యాంగ్ బెదిరిస్తోంది
- తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ప్రధాని నరేంద్ర మోదీ
- ఉత్తర బంగాల్‌ను నిర్లక్ష్యం చేసి మదర్సాలకు సుమారు రూ. 6,000 కోట్లు కేటాయించారని విమర్శ
- వారు ఈశాన్య ప్రాంతాన్ని దేశం నుంచి వేరు చేయాలని కోరుకున్నారు

## పార్లమెంట్ ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు!



- రాష్ట్రంలో భారీ బహిరంగ సభలు, ర్యాలీలకు ఏర్పాట్లు
- ఈ నెల 16, 17, 18 తేదీల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ బిల్లు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దేశ మహిళల తరపున కృతజ్ఞతలు తెలిపిన పురందేశ్వరి

2లో

## బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం

- ఏప్రిల్ 13 తర్వాత ప్రక్రియ ప్రారంభం
- రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత
- ఏప్రిల్ 13 తర్వాత ప్రక్రియ ప్రారంభం
- జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఝా వ్యాఖ్యలు





## అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం

- ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్లు
- అమర్‌నాథ్ వార్షిక యాత్ర వివరాలను వెల్లడించిన జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్

# రైజింగ్ అమరావతి



అమరావతి

- భవిష్యత్తులో పెట్టుబడులు ఇంకా పెరుగుతాయని రైతుల ఆశాభావం
- రాజధానిపై కూటమి ప్రభుత్వ చర్యలతో మంచి ఫలితాలు
- చాలా వేగంగా జరుగుతోన్న అమరావతి పనులు
- వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న అమరావతి ప్రతిష్ట
- అమరావతి బ్రాండ్‌ను చంద్రబాబు పునరుద్ధరిస్తున్నారన్న రాజధాని రైతులు

రాజధానికి రాజముద్రతో అమరావతిపై కమ్ముకున్న మబ్బులు తొలగిపోయాయి. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకున్న 3 రాజధానుల వంటి నిర్ణయాలు ఎవరూ చేయకుండా అమరావతికి రాజ్యాంగబద్ధమైన రక్షణ లభించింది. ఫలితంగా రాజధాని అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆలోచిస్తున్న వారికి కూడా నమ్మకం కలిగింది. నిర్మాణ పనులు పట్టాలెక్కడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సానుకూల ధోరణి, చట్టబద్ధమైన గుర్తింపు రావడంతో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి సానుకూల వాతావరణం ఏర్పడింది. ఈ పరిణామాలపై రాజధాని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జగన్ కారణంగా దెబ్బతిన్న అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ని పునరుద్ధరించి, పెట్టుబడిదారుల్లో విశ్వాసం - మిగతా3లో



## రూ.23 కోట్లతో 18 ఆలయాల అభివృద్ధి

- పుష్కరాలకు గోదావరి జిల్లాల్లోని పురాతన ఆలయాల అభివృద్ధి
- రూ.25 కోట్లతో పనులు: మంత్రి ఆనం
- కోటిలింగాల మహదేవునిసత్రంలో పుష్కర పనులకు మంత్రి ఆనం శంకుస్థాపన
- ఉమ్మడి జిల్లాలో రూ.23 కోట్లతో 18 ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడి



## పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరు

- అరుణాచల్‌ప్రదేశ్ అంశంలో చైనా తీరుపై భారత్ ఫైర్
- అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడంపై భారత్ మండిపాటు
- చైనా చర్యలను తీవ్రంగా ఖండించిన భారత్ అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే: కేంద్రం

## మహిళా రిజర్వేషన్‌ను అమలుచేసే టైం వచ్చింది



- లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు ప్రధాని లేఖ
- మహిళా రిజర్వేషన్ చట్టంపై ప్రధాని మోదీ లేఖ
- మహిళా రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి ఎంపీలంతా ఏకం కావాలని పిలుపు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు బీజేపీ త్రీ లైన్ విప్

## మహిళల రిజర్వేషన్ అమలుకు కేంద్రం తొందరపాటు

- రాజకీయ లబ్ధి కోసమే: ప్రధానికి ఖర్గే లేఖ
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడంపై ఖర్గే కీలక వ్యాఖ్యలు
- రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు ప్రభుత్వం తొందరపెడుతోందని ఆరోపణలు
- ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి లెటర్



# రైజింగ్ అమరావతి

-మొదటిపేజీ తరువాయి

నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్నచర్యలు మంచి ఫలితాలనిచ్చాయి. ముఖ్యంగా అమరావతి చట్టబద్ధత బిల్లుపై పార్లమెంటు ఉభయసభలు రెండింటిలోనూ ఆమోదం పొందడంతో పాటు గెజిట్ కూడా విడుదల అయ్యింది. కేంద్రం, రాష్ట్రంలోనూ ఒకే కూటమి అధికారం ఉన్నాయి. దీంతో దిల్లీ అమరావతి బిల్లుపై ఆశించిన స్థాయిలో మద్దతు కూడాలభిస్తోంది. ఇది పెట్టుబడిదారుల్లో భరోసా నింపింది. ఎటుచూసినా రాజధాని పనులు జరుగుతుండడం వల్ల అమరావతి ప్రాంతం జీవకళను సంతరించుకుంటోంది. 20 వేలకు పైగా కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు.



### తుదిమెరుగు దిద్దుకుంటున్నా భవనాలు

ఏడంతస్తుల సీఆర్డీఏ భవనాన్ని, దానిపక్కనే మరో 4 భవనాలను ప్రీఫ్యాబ్రికేటెడ్ విధానంలో నిర్మించారు. సీఆర్డీఏ, ఏడీసీలతో పురపాలక శాఖ విభాగాలు అన్నీ అమరావతి నుంచే పని చేస్తుండటం గమనార్హం. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, గెజిటెడ్ అధికారులు, సివిల్ సర్వెంట్లు, ఎన్జీవోలు, నాలుగవ తరగతి ఉద్యోగుల కోసం అపార్ట్?మెంట్ టవర్ల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. న్యాయమూర్తులు, మంత్రులు, ఉన్నతాధికారుల బంగ్లాల నిర్మాణాలు పూర్తియ్యాయి. ప్రస్తుతం వీటికి తుదిమెరుగు దిద్దుకుంటున్నాయి. ప్రధాన రహదారులతో పాటు జలాశయాలు, కాలువల నిర్మాణ పనులు మరింత వేగం పుంజుకున్నాయి.

### అమరావతి నిర్మాణాన్ని ఇక ఎవరూ ఆపలేరు

ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్న శాసనసభ, హైకోర్టు, సచివాలయం, హెచ్?ఓడీ కార్యాలయాల టవర్లను రెండు సంవత్సరాలలోగా పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. అమరావతి క్యాంటమ్ వ్యాలీ భవనాన్ని 50 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ఈ భవనాన్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయనున్నారు. వాటి కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఇప్పటికే గడువు కూడా నిర్దేశించారు. అమరావతి నిర్మాణాన్ని ఇక ఎవరూ ఆపలేరన్న నమ్మకాన్ని బ్యాంక్?లు, రుణ వితరణ సంస్థలు, పెట్టుబడిదారుల్లో కలిగించాయి. అమరావతిలో రూ.44,600 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో పలు సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

2014 నుంచి 2019 మధ్య ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేటు సంస్థలు భూములు తీసుకున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఒకేరోజు 15 బ్యాంకులకు సంబంధించిన కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు ప్రభుత్వం మరో 100 ఎకరాలు చొప్పున కేటాయించింది. దీంతో విస్తరణ ప్రణాళికలు కూడా అమలు చేస్తున్నాయి. భవిష్యత్తులో పెట్టుబడులు ఇంకా పెరుగుతాయనే భరోసా రైతుల్లో వ్యక్తమవుతోంది.

### మరిన్ని నిధులు సమకూర్చుకోవాలి

రాజధానికి తీసుకునే రుణాలు ఎఫ్?ఆర్?బీఎం పరిధిలోకి రాకుండా కేంద్ర ప్రభుత్వం మినహాయింపులు ఇచ్చింది. ఇప్పటికే బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి మొత్తంగా రూ.40,887 కోట్లు రుణం అందింది. ఞ్యా్యా.ఖీ.జ. మరో రూ.1,500 కోట్లు, ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నుంచి మరో రూ.14 వేల కోట్లు రుణానికి ప్రతిపాదనలు పంపించారు. రైతులకు స్థలాలు కేటాయించారు. మిగిలిన భూముల్ని విక్రయిస్తున్నారు. ఇప్పటికే బాండ్లు వంటి మార్గాల్లో మరిన్ని నిధులు సమకూర్చుకోవాలని సీఆర్డీఏ తలపోస్తోంది.

రాజధాని మీదుగా విజయవాడ బైపాస్ రహదారి నిర్మించగా, అది అందుబాటులోకి కూడా వచ్చింది. అమరావతి ఓఆర్?ఆర్? ప్రాజెక్టును 189.4 కి.మీ. పొడవునా 6 లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ రహదారిగా చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. దీనికి డీపీఆర్? సిద్ధమవుతోంది. భూసేకరణ మొదలైంది. తెలంగాణలోని ఎర్రుపాలెం నుంచి రాజధాని అమరావతి మీదుగా నంబూరు వరకు 57 కి.మీ. మేర రైల్వే లైన్ నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలవనున్నారు. ఇటీవలే అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహం ఆవిష్కరించారు. ఇలాంటివి మరికొన్ని త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దెబ్బతిన్న అమరావతి ప్రతిష్టను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించగలిగిందని రైతులు అంటున్నారు.

### సుర్బానా-జురాంగ్ సంస్థకు బాధ్యతలు

బిట్స్ అమరావతి క్యాంపస్ని వెయ్యి కోట్లతో నిర్మిస్తోంది. ఎక్స్?ఎల్?ఆర్?ఐ, నేషనల్? లా యూనివర్సిటీ వంటి ప్రముఖ విద్యా సంస్థలు త్వరలోనే నిర్మాణాలు ప్రారంభించనున్నాయి. రూ.600 కోట్లతో ఏపీ ఎన్ఆర్టీ భవనం నిర్మిస్తున్నారు. ఐటీ టవర్ల నిర్మాణానికి ఎల్? అండ్ టీ సంస్థకు 10 ఎకరాలు కూడా కేటాయించింది. పలు హోటళ్లు, ఆస్పత్రులు, స్కూళ్లకు ప్రభుత్వం స్థలాలిచ్చింది. త్వరలోనే నిర్మాణాలు ప్రారంభించనున్నాయి. రాజధాని 2వ దశలో భాగంగా ఇంటర్నేషనల్ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ ప్రాజెక్టుల కోసం 2వ విడత భూ సమీకరణ కూడా మొదలైంది. 7 గ్రామాల్లోని రైతుల నుంచి 16,562 వేల ఎకరాలను సీఆర్డీఏ సమీకరిస్తోంది. మొత్తం 709 చదరపు కి.మీ. ప్రాంతానికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసింది. అదే విధంగా వాటి బాధ్యతను సింగపూర్కి చెందిన సుర్బానా-జురాంగ్ సంస్థకు అప్పగించింది. అమరావతికి అన్నీ మంచి శకునములే అన్నట్లుగా పరిస్థితి ఉంది.

# టీడీపీలో థర్డ్ జనరేషన్..3.0



**విజయవాడ :** తెలుగుదేశం పా జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై తనదైన ముద్ర వేస్తున్నారు. పార్టీని సాంకేతికంగా పరిపుష్టం చేస్తూ, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో నేరుగా సంబంధాలు నెలకొల్పుకుంటూ ఎఆఖ 3.0 అనే కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. లోకేష్ ఇటీవలే ఎఆఖ 3.0 వెర్షన్ను లాంచ్ చేశారు. ఇది కేవలం ఒక నినాదం కాదు, పార్టీని మరింత శక్తివంతంగా, జవాబుదారీతనంతో నడిపించే ఒక వ్యవస్థ. ఇందులో భాగంగా కార్యకర్తలకు నేరుగా గుర్తింపు ఇవ్వడం, వారి పనితీరును అంచనా వేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీని ఒక నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం గా తీర్చిదిద్దాలని, ఏడాదికి కనీసం 300 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.పార్టీలో క్రమశిక్షణ విషయంలో లోకేష్ చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మళ్లీ గెలవాలంటే ప్రజల మధ్యే ఉండాలి అని ఎమ్మెల్యేలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. రెవెన్యూ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా, ఇసుక లేదా ఇతర అక్రమ రవాణాలో పాల్గొన్నా సహించేది లేదని తెగేసి చెప్పారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరును, ప్రజల్లో వారికున్న ఇమేజ్ను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా అంచనా వేస్తూ, గ్రాఫ్ పడిపోయిన వారికి క్లాస్ తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 85కు పైగా ప్రజా దర్బార్లు నిర్వహించి, వేలాది మంది అర్జీలను స్వయంగా స్వీకరించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఉదయాన్నే అందుబాటులో ఉంటూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు అధికారులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఇది కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, పార్టీ కార్యకర్తలకు కూడా తమ నాయకుడిని నేరుగా కలిసే ధైర్యాన్ని ఇస్తోంది.సాంకేతికతపై పట్టున్న లోకేష్, పార్టీ పర్యవేక్షణ కోసం ఓఎ ఎఆఖ యాప్ను సమర్థవంతంగా వాడుతున్నారు. ఈ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో ఏ కార్యకర్త చురుగ్గా ఉన్నారో, ఏ బూత్ స్థాయిలో పార్టీ బలహీనంగా ఉందో డేటా రూపంలో విశ్లేషిస్తున్నారు. పనితీరు ఆధారంగానే పదవులు, గుర్తింపు ఉంటాయని స్పష్టం చేయడం ద్వారా పార్టీలో సమర్థులకు ప్రాధాన్యత లభిస్తోంది. పారిశ్రామిక వేత్తల తరహాలో డాష్ బోర్డ్ మేనేజ్మెంట్ ద్వారా పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఆయన పనితీరుకు నిదర్శనం. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలను లోకేష్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. వైసీపీ హయాంలో కేసులు ఎదుర్కొన్న వారిని ఆదుకోవడంతో పాటు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం వంటి వేదికలపై సామాన్య కార్యకర్తలకు సీనియర్ నేతలతో సమానంగా గౌరవం కల్పిస్తున్నారు. పదవులు మూడు సార్లు మాత్రమే అనే కొత్త ప్రతిపాదన ద్వారా కొత్త రక్తాన్ని పొలిట్బ్యూరో స్థాయికి చేర్చాలని ఆయన చూస్తున్నారు. ఇది యువ నాయకత్వంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.లోకేష్ కేవలం చంద్రబాబు వారసుడిగా కాకుండా, తనకంటూ ఒక సొంత పనితీరు బ్రాండ్ ను సృష్టించుకున్నారు. అడ్మినిస్ట్రేషన్లో చురుగ్గా ఉంటూనే, పార్టీ యంత్రాంగాన్ని 24/7 అలెర్ట్గా ఉంచడంలో ఆయన సఫలీకృతమవుతున్నారు. లోకేష్ అనుసరిస్తున్న ఈ కార్పొరేట్ తరహా రాజకీయ వ్యూహం, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ఉన్న అనుబంధం టీడీపీని రాబోయే దశాబ్ద కాలానికి సిద్ధం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఏపీలో చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్

**నెల్లూరు :** ఏపీలో 13 ఏళ్ల పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేయటంపై ప్రభుత్వం ఫోకస్ పెటటింది. ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు చేయగా? త్వరలోనే విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయనున్నారు.ఇదే అంశంపై తాజాగా ఐటీ మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై మంత్రుల బృందం చర్చించింది పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్ ను అందుబాటులో ఉంచేవిధంగా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళలపట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లల డిజిటల్ భద్రత, శ్రేయస్సు, లీగల్ మెకానిజం ఫ్రేమ్ వర్క్ పై ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అధికారులు అధ్యయనం చేయాలన్నారు.పిల్లలను సెన్సిటివ్ కంటెంట్ కు దూరంగా ఉంచడంపై ఆస్ట్రేలియా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు. వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్ తో కూడిన ఏజ్ టోకెన్ ల వినియోగంపై అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయం అనంతరం కేంద్రప్రభుత్వ చట్టపరిధిలోని అంశాలపై నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సున్నితమైన కంటెంట్ ను చిన్నపిల్లలకు దూరంగా ఉంచడంపై విధివిధానాలు, ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు మంత్రుల బృందానికి వివరించారు. ఐటీ చట్టంలోని సెక్షన్ ? 46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.13 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమికంగా

## రూ.23 కోట్లతో 18 ఆలయాల అభివృద్ధి

రాష్ట్రంలో గోదావరి పుష్కరాలు వచ్చే సంవత్సరం జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. వచ్చే గోదావరి పుష్కరాలకు కోనసీమ జిల్లాలోని పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబుకి కృష్ణ, గోదావరి పుష్కరాలు నిర్వహించడంలో విశేష అనుభవం ఉందని ఆయన ఆధ్వర్యంలోనే మరోసారి విజయవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. సుమారు 10 కోట్ల మంది భక్తులు గోదావరి పుష్కరాలలో పుణ్యస్నానాలు ఆచరిస్తారని అంచనా వేశారు. అందుకు తగ్గట్లుగానే పనులు చేపడుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాజమహేంద్రవరంలో చెప్పారు.

కోటిలింగాల ఘాట్ పందిరి మహదేవుని సత్రం వద్ద 9 కోట్ల 55 లక్షల రూపాయలు నిధులతో చేపట్టిన ఆరు పనులకు ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరుతో కలిసి మంత్రి ఆనం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గోదావరి జిల్లాలో 43 ఆలయాల్లో రూ. 51 కోట్ల 79 లక్షలు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి రామనారాయణ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా గోదావరి మహా పుష్కరాలకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి 200 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని మంత్రికి ఎమ్మెల్సీ సోమిరాజు సూచించారు. అనంతరం అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వాడపల్లి, మందపల్లి శనేశ్వరస్వామి ఆలయాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రూ.16.20 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద రూ.12 కోట్లతో నిర్మించనున్న 54 గదులు, 4 డార్మెట్రీలతో శ్రీనివాసం నిర్మాణానికి, మందపల్లి మందేశ్వర శనీశ్వరస్వామివారి ఆలయం వద్ద రూ.3 కోట్లతో నిర్మించనున్న తైలాభిషేకం భవనం, రూ.1.20 కోట్లతో నిర్మించనున్న శాశ్వత అన్నదాన భవనం నిర్మాణానికి మంత్రి ఆనం శంకుస్థాపనలు చేశారు. ఈ క్రమంలో మంత్రి ఆనం మాట్లాడుతూ గోదావరి పుష్కరాల కోసం జిల్లాలో రూ.23 కోట్ల 79 లక్షలతో 18 ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కామన్ గుడ్ ఫండ్ కింద 24 ఆలయాలకు రూ.25 కోట్లుతో పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధూప దీప నైవేద్యాలకు 202 ఆలయాలకు రూ.10,000 చొప్పున రూ.2 కోట్ల 42 లక్షలు ప్రతి నెల విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, దేవాదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్, కూటమి నేతలు పాల్గొన్నారు.

### 10 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు

మరోవైపు గోదావరి పుష్కరాలు వచ్చే సంవత్సరం జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరగనుండగా, వీటిలో కీలక రోజుల్లో (పీక్ డేస్) సగటున కోటి మంది చొప్పున పుష్కర స్నానాలు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరాలు మొదలయ్యే రోజు, చివరి రోజు, వారాంతాలైన శని, ఆదివారాలు, అమావాస్య రోజున సుమారు కోటి మంది చొప్పున భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు. ఆరు జిల్లాల పరిధిలో మొత్తంగా ఏర్పాటుచేసే ఘాట్లలో సుమారు 8 నుంచి 10 కోట్ల మంది పుణ్యస్నానాలు చేస్తారని అధికారులు లెక్కలు వేశారు. 2015స సంవత్సరంలో జరిగిన పుష్కరాల్లో దాదాపు 4.86 కోట్ల మంది పుణ్యస్నానాలు చేశారు. అత్యధికంగా 2015వ సంవత్సరం జులై 18న 58.26 లక్షలు, 19వ తేదీన 56.23 లక్షల మంది భక్తులు వచ్చారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రత్యేక ఏర్పాట్ల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## పార్లమెంట్ ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు!

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి చెప్పారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడతారని తెలిపారు. దేశంలో సగభాగం మహిళలు ఉన్న ఇప్పటివరకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లభించలేదన్నారు. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో త్వరలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదయోగ్యం లభించడం సంతోషకరమైన విషయం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దేశ మహిళల తరఫున పురందేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించారు. మహిళలు రాజకీయాల్లోకి మరింత చురుగ్గా రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేరళ ఎన్నికల్లో బీజేపీకి సీట్లు, ఓట్లు పెరగనున్నాయని పురందేశ్వరి తెలిపారు. కూటమి మహిళా నాయకులతో కలిపి రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడారు.

దేశ చరిత్రలో మహిళా రిజర్వేషన్ బిల్లు- నారీశక్తి వందన్ అధినీయం ఆమోదం పొందడం ఒక చారిత్రాత్మక ఘట్టమని, ఇది మహిళా లోకానికి ప్రధాని మోదీ అందించిన గొప్ప వరమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిదా రాజు తదితరులు కొనియాడారు. సెప్టెంబర్ 2023లో కొత్త పార్లమెంట్ భవనంలో ప్రవేశపెట్టిన ఈ బిల్లు, స్త్రీ శక్తికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. గతంలో ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్న ఈ బిల్లును ప్రధాని పట్టుదలతో ఉభయ సభల్లో 99.9% మద్దతుతో ఆమోదింపజేశారని విజయవాడ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు.

### 2029 నాటికి పూర్తి స్థాయిలో రిజర్వేషన్లు


సుమారు 750 మంది సభ్యులలో కేవలం ఇద్దరు మాత్రమే దీనిని వ్యతిరేకించడం ఈ బిల్లు పట్ల ఉన్న జాతీయ ఏకాభిప్రాయానికి నిదర్శనమని పీవీఎన్ మాధవ్ అన్నారు. 1996, 2010లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బిల్లును తెచ్చినా, చిత్తశుద్ధి లేకపోవడం కుట్రల వల్ల లోక్సభలో ఆమోదం పొందలేకపోయిందని విమర్శించారు. జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేసి 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లను పూర్తి స్థాయిలో అమలు చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ విజయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతిలో భారీ బహిరంగ సభలు, మహిళా స్కూటీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల మద్దతు కోసం సిగ్నేచర్ వాల్స్, మిస్డ్ కాల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, మగవారు కూడా పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని కోరారు. ఈ బిల్లులోని క్లాజులకు సంబంధించి అవసరమైన సవరణలు చేసేందుకు ఈనెల 16, 17, 18 తేదీల్లో జరిగేపార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో చర్యలు తీసుకుంటారన్నారు. బిల్లుతో మహిళల జీవితాల్లో వెలుగులు : ముద్రా యోజన, స్టాండప్ ఇండియా, ఉజ్వల యోజన వంటి పథకాల ద్వారా మహిళలు ఇప్పటికే ఆర్థికంగా ఎదిగారని, ఆవాస్ యోజన ద్వారా ఇళ్లపై యాజమాన్య హక్కులు కల్పించి మోదీ ప్రభుత్వం భద్రతనిచ్చిందని మాధవ్ తెలిపారు. 2047 నాటికి భారత్ను వికసిత భారత్?గా మార్చడంలో మహిళల భాగస్వామ్యం కీలకమని, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వలె ఈ బిల్లు కూడా మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలను కేవలం పార్టీ పరంగానే కాకుండా, కూటమి పార్టీలైన తెలుగుదేశం వంటి మిత్రపక్షాలతో కలిసి పార్టీలకు అతీతంగా మహిళా సాధికారత కోసం ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు.

## కర్నూలులోనే మూడు ప్రధానా కార్యాలయాలు

**కర్నూలు :** కర్నూలులోని రాష్ట్ర వక్ఫ్ ట్రైబ్యునల్ అమరావతికి తరలించాలని దాఖలైన పిల్ను హైకోర్టు కొట్టేసింది. వక్ఫ్ ట్రైబ్యునల్ను అమరావతిలో కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కోర్టుకు లాయర్ తెలిపారు. మరోవైపు లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ కార్యాలయాలను కూడా కర్నూలులోనే కొనసాగిస్తామని ప్రభుత్వం తెలిపింది. 2021లో కార్యాలయాల తరలింపు పిల్లు దాఖలయ్యాయి. తాజాగా ప్రభుత్వ క్లారిటీ ఇవ్వడంతో ఈ మూడు ముఖ్యమైన కార్యాలయాలు కర్నూలులోనే కొనసాగనున్నాయి. కర్నూలులోనే వక్ఫ్ ట్రైబ్యునల్, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ) కార్యాలయాలు కొనసాగుతాయని ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఏపీ హైకోర్టులో రాష్ట్ర వక్ఫ్ ట్రైబ్యునల్ తరలింపుపై పిల్ దాఖలైంది.. కర్నూలులో ఉన్న వక్ఫ్ ట్రైబ్యునల్ను అమరావతికి తరలించేలా ఆదేశాలు ఇవ్వాలని 2021లో సామాజిక కార్యకర్త మహ్మద్ ఫరూఖ్ షిబ్లి హైకోర్టును కోరారు. ట్రైబ్యునల్ మినహా వక్ఫ్బోర్డు, తదితర మైనారిటీ సంస్థలన్నీ విజయవాడలో ఉన్నాయని పిటిషనర్ తరఫు లాయర్ కోర్టులో వాదనలు వినిపించారుపరిపాలనా సౌలభ్యం కోసం ట్రైబ్యునల్ను అమరావతికి తరలించాలని పిటిషనర్ తరఫు లాయర్ కోరారు. వక్ఫ్ సంస్థలు, ఆస్తులు, వివాదాలకు సంబంధించిన ఎక్కువ కేసులు కర్నూలుతో పాటుగా చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్నాయని ప్రభుత్వం తరఫున లాయర్ వాదించారు. హైకోర్టు కూడా వక్ఫ్ ట్రైబ్యునల్ కర్నూలులో ఉండటంలో న్యాయం ఉందని అభిప్రాయపడింది..

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు


## - ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి



పులివెందుల అర్బన్ ఏప్రిల్ 12

పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన పేర్ల శేషా రెడ్డి




వేముల కదిలించే వార్త ఏప్రిల్ 12

వేముల ఎస్సీ కాలనీకి చెందిన గోపాల్ కుమార్తె వివాహ వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు గోపాల్ ప్రత్యేక ఆహ్వానం మేరకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి సోదరుడు పేర్ల శేషా రెడ్డి హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అది పవిత్రమైనదని ఆ విలువ చాలా గొప్పదని తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వివాహ వేడుకల్లో పలువురు శ్రేయోభిలాషులు అభిమానులు శేషారెడ్డి ఆప్యాయంగా పలకరించగా కొద్దిసేపు వివాహ వేడుకల్లో ఆప్యాయంగా గడిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గోపాల్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# భాకరాపురం చీకటిమయం

# వీధిలైట్లు వెలగక ప్రజలు ఇబ్బందులు




పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 12

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని భాకరాపురంలో వీధిలైట్లు వెలగక చీకటిమయంతో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపోయారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు మాట్లాడుతూ వీధిలైట్లు వెలగడం లేదని, మరమ్మత్తులు కూడా చేపట్టడం లేదని, పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, రాత్రి సమయాలలో చీకటిమయంలో కుక్కల బెడదతో పలు ఇబ్బందులు ప్రమాదాలు ఎదుర్కోవడం జరుగుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులైన, ప్రజా ప్రతినిధులైన స్పందించి భాకరాపురంలో వీధిలైట్లు వెలిగించాలని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉత్తమ సమాజ నిర్మాణానికి కృషి.

## - ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన.


## - మరిన్ని సేవలందించేందుకు తోడ్పాటు అందిస్తాం.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 12

ఉత్తమ సమాజ నిర్మాణానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కృషి చేస్తోందని ఆ సంస్థ మండల శాఖ ఛైర్మన్ బంగ్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగీశ్వర్ బాబు లు వెల్లడించారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో మానవత సంస్థ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ప్రముఖ వైద్య నిపుణులు డా.శివకృష్ణ, డా.అపర్ణ లతో పాటు అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులు, వివిధ రకాల సాధారణ వైద్య సేవలతో పాటు కంటి సంబంధిత సమస్యలపై వైద్య సేవలను అందించారు. మానవత సంస్థ ఛైర్మన్ బంగ్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగీశ్వర్ బాబు, మానవత కుటుంబ సభ్యులు, విధ్యార్థి వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేశారు. వేంపల్లె మండలం, చూట్టు ఉన్న గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరుచుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా బంగ్రెడ్డి చక్రపాణిరెడ్డి, డా.యోగీశ్వర్ బాబు లు మాట్లాడుతూ గడిచిన కొన్ని దశాబ్దాల కాలం నుంచి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వివిధ అనేక రకాల సేవలు అందిస్తున్నామని వివరించారు. ఉత్తమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు దాతలు కూడా ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానవత కుటుంబ సభ్యులు కావలి క్రిష్ణతేజ, డాక్టర్ రంగయ్య, డా.రాజారాం, రామమునిరెడ్డి, తేజ, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ అవినాష్ రెడ్డి






పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 12

పులివెందుల గంగిరెడ్డి తోట బసిరెడ్డి పల్లె శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం వెన్నపూస రామ్ లక్ష్మణ్ రెడ్డి ,స్పందన వివాహ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప మాజీ కౌన్సిలర్ కోడి రమణ, సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, ఇతర వైసీపీ నాయకులు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అతి పవిత్రమైనదని తెలియజేస్తూ ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి వివాహ వేడుకల్లో పలువురితో ఆప్యాయంగా పలకరిస్తూ ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు స్నేహితులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో వైసిపి శ్రేణులు

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 12

పులివెందుల పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలు ఘనంగా జరగగా వైసిపి శ్రేణుల అభిమానుల ప్రత్యేక ఆహ్వానం మేరకు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పలు వైసీపీ శ్రేణులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాటిలో భాగంగా పులివెందుల పట్టణ పరిధిలోని వీజీ పెన్షన్ హాల్ నందు గొద్దిపల్లి సర్పంచ్ రామాంజనేయులు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులైన చంద్ర కిరణ్ , యశ్విత లను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాల తో వర్ధిల్లాలని వివాహ బంధం అతి పవిత్రమైనదని అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగినది .ఈ వివాహ వేడుకల్లో వేముల మండలం ఇన్చార్జి సాంబశివారెడ్డి , వేముల మండల జడ్పిటిసి బైప రెడ్డి , అలాగే పులివెందుల పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి , వైసీపీ నాయకులు పార్లపల్లి కిషోర్, తోటం శెట్టి హరి, పుర పట్టణ ప్రముఖ వైసిపి నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వివాహ వేడుకల్లో ఎంపీ అవినాష్ రెడ్డితో పలువురు ఆప్యాయంగా పలకరించగా కొద్దిసేపు వివాహ వేడుకల్లో ఆనందంగా గడిపారు.



# నారీ శక్తితో నవభారత నిర్మిస్తున్న మోడీ ప్రభుత్వం.

## - భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్.

**వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 12** నారీ శక్తితో నవ భారతాన్ని నిర్మిస్తున్న మోడీ ప్రభుత్వం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆదివారం వేంపల్లి లో ఆయన మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలు చట్ట సభల్లో కీలక పాత్ర పోషించినప్పుడే రాష్ట్ర దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం నారీ శక్తి అధినియం ద్వారా మహిళా రిజర్వేషన్లను కల్పించడం జరుగుతుందని చెప్పారు దశాబ్దాలుగా అందని ద్రాక్షలా ఉన్న 33 % మహిళా రిజర్వేషన్ల కలను మోదీ ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన తెలిపారు. రానున్న రెండు మూడు రోజుల్లో ప్రత్యేక పార్లమెంట్ సమావేశపరిచి మహిళా రిజర్వేషన్ల బిల్లును పాస్ చేయడం జరుగుతుందని అన్నారు. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా దేశాభివృద్ధిలో నారీ శక్తిని అగ్రస్థానంలో నిలబెట్టడమే ఈ బిల్లు యొక్క లక్ష్యం అని చెప్పారు.




# ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శ.


## - మాజీ సర్పంచ్ యోగక్షేమాలపై ఆరా

**వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 12**

కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాయవరం.రామలింగయ్యని పరామర్శించారు. ఆదివారం వేంపల్లెలోని రామలింగయ్య స్వగృహానికి ఎంపి చేరుకుని, యోగక్షేమాలపై ఆరాతీసారు. ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ అవసరమైన తన దృష్టికి తేవాలని కోరారు. మాజీ సర్పంచ్ రామలింగయ్య విశిష్టమైన సేవలు అందించారని ఎంపి గుర్తు చేశారు. అనంతరం వేంపల్లిలోని మధు రెడ్డి కన్వెన్షన్ కళ్యాణ మండపంలో చక్రాయపేట మండలానికి చెందిన మూలం రెడ్డి యోగాంజనేయరెడ్డి, సునీత దంపతుల కుమార్తె శ్వేత, సాయి చరణ్ రెడ్డి ల వివాహం జరిగింది. కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మడక రామాంజనేయరెడ్డి, శివ కేశవరెడ్డి, రమణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నందిపల్లి నందీశ్వర ఆలయాన్ని దర్శించిన తులసి రెడ్డి.





**వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 12** పులివెందుల నియోజకవర్గం, వేంపల్లె మండలం,నంది పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన నందీశ్వరాలయాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి దర్శించారు.ఆలయ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఆలయ నిర్వహకులు రామాంజనేయరెడ్డి తులసి రెడ్డిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన,ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణం లో నందీశ్వరాలయం నిర్మించబడిందని,అశాంతితో అల్లాడుతున్న ఆధునిక సమాజానికి నంది పల్లి నందీశ్వరాలయం లాంటి ఆధ్యాత్మిక క్షేత్రాలు ఎంతోఅవసరం అని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరిమి రెడ్డి అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, నామా వినయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నారిశక్తితో మహిళా రిజర్వేషన్లు కల్పిస్తున్న బిజెపి ప్రభుత్వం.

### - మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెడబల్లి సుష్మ.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 12

దేశ ప్రధాని నరేంద్ర మోడీ నారీ శక్తి నవభారతం ద్వారా సమాజంలో సగభాగమైన మహిళలకు చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్లు కల్పించడం ఒక వరం లాంటిదని పెడబల్లి సుష్మ మాట్లాడారు. తదనంతరం నకలను మోదీ ప్రభుత్వం నెరవేర్చడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశం 2029 ఎలక్షన్ నాటికి లోక్సభ మరియు అసెంబ్లీ స్థానాలలో మహిళలు ఎక్కువగా పోటీ చేయాలని ఉద్దేశంతో పార్లమెంట్ సభలలో ఈ బిల్లును పాస్ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఎప్పుడైతే మహిళ బాగుంటుందో ఆ కుటుంబం బాగుంటుంది,రాష్ట్రం బాగుంటుంది. రాష్ట్రం బాగుంటుందో దేశం బాగుంటుంది అని ఆమె తెలిపారు.ఈ మహిళ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినందుకు మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అనాధవృద్ధులకు అన్నదానం.


### - జనసేన నేత పోతిరెడ్డి చలపతి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 12

స్థానిక మథర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాధవృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మాజీ సర్పంచ్, జనసేన నేత పోతిరెడ్డి చలపతి వెల్లడించారు. ఆదివారం పోతిరెడ్డి నారాయణ పదో వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చలపతి మాట్లాడుతూ తన తండ్రి నారాయణ పదో వర్ధంతిని పురస్కరించుకుని ఆశ్రమంలోని అనాధ వృద్ధుల మధ్య ఈ వేడుకను చేపట్టామన్నారు. అలాగే సమాజంలో ఉన్న నిస్సహాయకులకు తోడ్పాటు అందించేందుకు ప్రతి ఒక్కరూ దోహద పడలన్నారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి నిఖిలేంద్ర రాయల్, సూర్య నారాయణ, కొండయ్య, వలి, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## భక్తీ శ్రద్ధలతో శ్రీ నందీశ్వరాలయ మండల పూజ.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 12

వేంపల్లె మండలంలోని నందిపల్లె గ్రామంలో రూ.6కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీ నందీశ్వరాలయంలో ఆదివారం భక్తీ శ్రద్ధలతో మండల పూజ నిర్వహించామని ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. అర్చకులు బద్రి స్వామి నేతృత్వంలో అర్చక స్వాములు సాయి,కృష్ణ శర్మ స్వాము లచే వేద మంత్రోచ్చారణతో మహాశాంతి అభిషేకం, జలాభిషేకం, పుణ్యాహావచనం, కలశద్వాసన,కలశ ప్రదక్షిణ, రుద్ర హోమము, కలశ హోమం, మహా మంగళ హారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అభిషేకం అనంతరం నందీశ్వరుడిని, పార్వతీ దేవిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.4000 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.దక్షిణ భారతదేశంలోనే ఇలాంటి ఆలయ నిర్మాణం ఎక్కడ లేదని భక్తులు పేర్కొన్నారు. ఈ ఆలయానికి రోజురోజుకు భక్తజనం పెరుగుతుంది.



## క్రూరమైన దాడులకు స్వస్తి పలకాలి

### - కీర్తన కుటుంబాని పరామర్శించిన

### - ఎంపీ అవినాష్ రెడ్డి




కాజీపేట కదిలించే వార్త ఏప్రిల్ 12:

ప్రేమోన్మాది చేతిలో దారుణ హత్యకు గురైన కీర్తన కుటుంబాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,మైదుకూరు మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఖాజీపేట మండలం అగ్రహారం గ్రామంలోని బాధిత కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి వారికి పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.?అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై తీవ్ర ఆందోళన కరంగా ఉందని వ్యక్తం చేశారు.కీర్తన ఇంటికి వచ్చి మరీ గొంతు కోసి చంపడం అత్యంత క్రూరమని, ఇటువంటి ఘటనలు సమాజంలో భయాందోళనలు కలిగిస్తున్నాయని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోందని,దీనివల్ల యువత పెడదారి పట్టి మృగాలుగా మారుతున్నారని విమర్శించారు.గ్రామాల పొలిమేరల్లో ఉన్న బెల్ట్ షాపులే నేరాలకు అడ్డాగా మారుతున్నాయని వాటిని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు.నేరస్తులకు వెన్నులో వణుకు పుట్టేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని కోరారు.పాఠశాల స్థాయి నుంచే మెరుగైన విద్యతో పాటు నైతిక విలువలను బోధించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు బాధిత గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు అన్ని విధాల అండగా ఉంటాం

### వివిధ కార్యక్రమాలలో జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



వేముల కదిలించే వార్త ఏప్రిల్ 12 వేముల మండల పరిధిలో వేముల వైకాపా మండల కన్వీనర్ సాంబశివారెడ్డి తో కలిసి వైకాపా నాయకులను పరామర్శించి అధైర్య పడవద్దని అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగాఆదివారం జిల్లావ్యాప్తంగా జరిగినటువంటి పలు శుభకార్యాలలో మరియు పరామర్శల కార్యక్రమాలలో జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో పలువురు నేతల ఆహ్వానం మేరకు వివాహ శుభకార్యాలలో అవినాష్ రెడ్డి పాల్గొని ఆత్మీయులను పేరుపేరునా పలకరిస్తూ నూతన వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాలలో కుటుంబ పెద్దలు మరియు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం.

### - సీఐ.నరసింహులు



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 12

మండలంలోని రాజీవ్ నగర్ కాలనీలో మహిళల భద్రత పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించినట్లు సీఐ. నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు డయల్ 112 సేవలు, శక్తి యాప్ వినియోగం, బాల్య వివాహాల నివారణ, వరకట్న వేధింపులు మరియు కుటుంబ హింసపై చట్టపరమైన చర్యల గురించి వివరించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేదా వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని, పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుందని సీఐ. నరసింహులు తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం ద్వారా వేగంగా సహాయం పొందవచ్చని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వరకట్న వేధింపులు, కుటుంబ హింస వంటి సమస్యలను మహిళలు సహించకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమ భద్రతపై మరింత జాగ్రత్త వహించే అవకాశం ఉంటుందని సిఐ నరసింహులు పేర్కొన్నారు. అలాగే యువకులు ఎలాంటి ఆ సాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.గ్రామాల్లో శాంతి భద్రతలు, మహిళల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు.

### - సీఐ టి.నరసింహులు






ట్రాఫిక్ అంతరాయం కలిగించేలా బోర్డులను రోడ్డుపై పెడితే అలాంటి దుకాణాలపై కఠిన చర్యలు తప్పవని సీఐ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వేంపల్లెలో ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సాధించారు. వేంపల్లె లోని ఆర్టీసీ బస్టాండ్ నుండి నల్గొండ కోడలి వరకు ట్రాఫిక్ పై పర్యవేక్షించారు. అంతరాయం కలిగిస్తూ రోడ్లపై పెట్టిన బోర్డులను తొలగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రైనేజీ కాలువ లోపలికి దుకాణదారులు బోర్లను పెట్టుకోవాలని సూచించారు. రోడ్లపై బోర్డును,బైకులను అడ్డంగా పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వాహనదారు ట్రాఫిక్ నిబంధనలో తప్పనిసరిగా పాటించాలని ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.ఆదివారం స్థానిక గాంధీ రోడ్డులో రికార్డులు సరిగా లేని వాహనాలకు లైసెన్స్ లేని వ్యక్తులకు హెల్మెట్ వాడని వ్యక్తులకు ఫైన్ విధించారు. లైసెన్స్ ఉన్న వ్యక్తులు మాత్రమే వాహనాలు నడపాలి,లేని ఎడల అలాంటి వాహనలను నడిపినచో సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంగీత సామ్రాజ్ఞి ఆశా భోస్లే కన్నుమూత -- భారత సంగీతానికి అపూర్వ లోటు

### - కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'



భారతీయ సంగీత ప్రపంచాన్ని తన స్వర మాధుర్యంతో ఎనిమిది దశాబ్దాల పాటు అలరించిన లెజెండరీ గాయని ఆశాభోంస్లే (92) కన్నుమూశారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె మరణంతో భారతీయ సినీ సంగీతంలో ఒక స్వర్ణ యుగానికి తెరపడింది.ప్రఖ్యాత గాయని లతా మంగేష్కర్ సోదరిగా సంగీత రంగంలో అడుగుపెట్టిన ఆశా భోస్లే, తక్కువ కాలంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకున్నారు. 1950 దశకంలో బాలీవుడ్లో తన గాన ప్రస్థానాన్ని ప్రారంభించి, 1952లో వచ్చిన సంగ్దిల్ చిత్రంతో మంచి గుర్తింపు పొందారు. అనంతరం పరిణీతి, బూట్ పాలిష్ వంటి చిత్రాలతో అగ్ర దర్శకుల దృష్టిని ఆకర్షించారు.హిందీ, మరాఠీతో పాటు అనేక భాషల్లో వేలాది పాటలు పాడిన ఆశా భోస్లే, తన గాత్రంతో సంగీత ప్రపంచాన్ని శాశ్వతంగా మంత్ర ముగ్ధులను చేశారు. 1970 దశకంలో "పియా తూ అబ్ తో ఆజా", "దమ్ మారో దమ్", "చురా లియా హై తుమ్నే" వంటి పాటలతో సంచలనం సృష్టించారు. ప్రముఖ గాయకుడు మొహమద్ రఫీతో కలిసి పాడిన "మాంగ్ కే సాథ్ తుమ్హారా", "సాథీ హాత్ బధానా", "ఉడేన్ జబ్ జబ్ జుల్ఫేన్ తేరీ" వంటి పాటలు నేటికీ ఎవర్గ్రీన్ హిట్స్గా నిలిచాయి.సంగీత దర్శకుడు ఆర్.డి.బర్మన్ తో కలిసి చేసిన గీతాలు కొత్త ట్రెండ్ను సృష్టించాయి. "ఆజా ఆజా", "పియా తూ అబ్ తో ఆజా", "యే మేరా దిల్" వంటి డ్యాన్స్ నంబర్లతో యువతను ఉర్రూతలూగించారు. కమర్షియల్ పాటలకే పరిమితం కాకుండా గజల్స్ పాడి జాతీయ అవార్డులను కూడా అందుకున్నారు.1990 దశకంలో రంగీలా చిత్రంలోని పాటలతో కొత్త తరం శ్రోతలను సైతం ఆకట్టుకున్నారు. సంగీత రంగానికి చేసిన విశేష సేవలకు గాను దాదాసాహెబ్ ఫాల్కే, పద్మ విభూషణ్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారు.సంగీత సామ్రాజ్ఞిగా కీర్తి పొందిన ఆశాభోంస్లే మరణం భారతీయ సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆమె స్వరం, ఆమె గాన మాధుర్యం శాశ్వతంగా సంగీత ప్రేమికుల హృదయాల్లో మారుమోగుతూనే ఉంటుంది.

**-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'**

**కవి, రచయిత అనువాదకుడు**

# అలరించిన ఘంటసాల సినీ సంగీత విభావరి

### - ఘంటసాల గానం అజరామరం

### - ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం



తిరుపతి రూరల్ కదిలించే వార్త 12 ఏప్రిల్ తిరుపతిలో మధుర గాయకుడు, పద్మశ్రీ ఘంటసాల గానం అజరామరంగా నిలిచి ఉంటుందని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.ఘంటసాల గానకళాపీఠం, ఘంటసాల గాన గౌతమి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మహతి ఆడిటోరియంలో నిర్వహించిన ఘంటసాల 52వ వర్ధంతి సభ, సినీ సంగీత విభావరి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘంటసాల గానం చేసిన భగవద్గీత తెలుగుజాతికి వరమని, ఆయన తెలుగు నాట జన్మించడం మన పూర్వజన్మ సుకృతం అని తెలిపారు.ఘంటసాల గానకళా పీఠం అధ్యక్షుడు మల్లం విజయకుమార్ రెడ్డి, ఘంటసాల గాన గౌతమి అధ్యక్షుడు చిప్పాడ నాగేశ్వరరావు, బేబీ కమల, బొందు రామచంద్రారెడ్డి, నాయని మధు పలు పాటలను మృదు మధురంగా ఆలపించి శ్రోతల మన్ననలను అందుకున్నారు. మల్లం మోహన్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, టీటీడీ యూనియన్ నాయకుడు ఆంజనేయులు, గాయకులు సోము ఉమాపతి, నగరానికి చెందిన ప్రముఖులు, సంగీతాభిమానులు, కళాప్రియులు కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు.

# మే 5వ నుంచి 13 వరకు గంగజాతర:

# ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు




తిరుపతి కదిలించే వార్త 12 ఏప్రిల్

తిరుపతిలోతాతయ్యగుంట గంగ జాతర ఆహ్వాన పత్రిక, కరపత్రం, గోడ పత్రికలను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆవిష్కరించారు. మే 5వ తేది రాత్రి చాటింపుతో తాతయ్యగుంట గంగ జాతర ప్రారంభమై మే 13వ తేది తెల్లవారుజామున విశ్వరూప దర్శనంతో ముగుస్తాయని ఆయన వెల్లడించారు. మే 12వ తేది అంగరంగ వైభవంగా గంగ జాతర జరుగుతుందని ఆయన తెలిపారు. గంగజాతర పనులను ఆలయ పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్, పాలకమండలి సభ్యులు నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. తిరుపతితో పాటు చుట్టు పక్కల గ్రామాలతో పాటు రాయలసీమ వ్యాప్తంగా అమ్మవారి ఆశ్శిశ్శుల కోసం జాతర సమయంలో వస్తారని ఆయన తెలిపారు. అమ్మవారి దర్శన భాగ్యం కల్పనలో సామాన్య భక్తులకే పెద్దపీఠవేస్తామని ఆయన చెప్పారు. గంగజాతర ఏర్పాట్లను తాతయ్య గుంట గంగమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్, పాలకమండలి సభ్యులు ఏర్పాట్లు నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతర సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుని పోనున్నట్లు ఆయన తెలిపారు. గంగజాతరను రాజకీయాలకు అతీతంగా నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్ చెప్పారు. రాయలసీమతోపాటు తమిళనాడు, కర్నాటక నుంచి జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. జాతర పనులను పాలకమండలి సమిష్టిగా పర్యవేక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ లు, శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, జేబి శ్రీనివాస్, పులుగోరు మురళీ, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ వి ఎం శ్రీధర్, , కంకణాల రజనీకాంత్, జలపోతు చంద్ర, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, ఆముదాల వెంకటేష్, జానకీరామ్ రెడ్డి, ఆళ్వార్ మురళీ, కీర్తన, సుభాషిణి, రాజేష్ ఆచ్చారి, శిరీష, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ మేధా స్కూల్ విద్యార్థి



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 12 సింహాద్రిపురం లోని శ్రీ మేధా స్కూల్ ఉన్నత చదువులు చదివిన పూర్వ విద్యార్థి కృష్ణ శశాంక్ రెడ్డి ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటుకోవడం జరిగింది. వివరాలలోకి వెళితే సింహాద్రిపురం లోనిశ్రీ మేధాస్కూల్ కరస్పాండెంట్ కుమారుడు కృష్ణ శశాంక్ రెడ్డి తెలంగాణలో వెలువడిన ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో 470 కి 463 మార్కులు సాధించాడు. అబ్బాయి సింహాద్రిపురం లోని శ్రీ మేధా స్కూల్ పూర్వ విద్యార్థి కావడం హర్షినియమని అభినందిస్తూ, మరింత ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రోత్సహిస్తూ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## స్లీపర్ బస్సు స్వాధీనం, వారాంతంలో 40 వాహనాలపై కేసు నమోదు. తిరుపతి జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాసులు




తిరుపతి రూరల్ కదిలించే వార్త 12 ఏప్రిల్

తిరుపతి జిల్లాలోజిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహను ఆదేశాల మేరకు తిరుపతికి వస్తున్న కాంట్రాక్ట్ క్యారేజ్ వాహనాలపై విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీల నిర్వహణ కావిస్తున్నారు. ప్రయాణికుల భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకొని, రహదారి భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయించే దిశగా ఈ తనిఖీలు చేపట్టబడినవి.గత వారం రోజులుగా జిల్లాలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రధాన రహదారులు, చెక్‌పోస్టులు మరియు టోల్ గేట్ల వద్ద నిరంతర తనిఖీలు జరుగుతున్నాయిఈ తనిఖీల సందర్భంగా జగదల్పూర్ నుండి తిరుపతి వైపు ప్రయాణిస్తున్న ఒక కాంట్రాక్ట్ క్యారేజ్ స్లీపర్ బస్సు ాూ×ూ–119 నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించబడింది. ముఖ్యంగా వాహన నిర్మాణం, బెర్త్ అమరిక, భద్రతా ప్రమాణాలు మరియు అత్యవసర నిష్క్రమణ మార్గాల విషయంలో గణనీయమైన లోపాలు ఉన్నందున, సంబంధిత వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది.అదనంగా, ఇతర కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై కూడా విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, పలు రకాల ఉల్లంఘనల కింద 40 బస్సులపై కేసులు నమోదు చేశారు . వీటిలో ముఖ్యంగా అగ్నిమాపక నియంత్రణ పరికరము, అత్యవసర ద్వారాలు, అధిక ప్రయాణికులు, భద్రతా ప్రమాణాల లోపాలు మరియు అవసరమైన పత్రాలు లేకపోవడం వంటి అంశాలు గుర్తించబడినవి. ఈ వాహనాలపై ఆరు లక్షల రూపాయల అపరాధ రుస్తుం విధించడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు దామోదర్ నాయుడు, శ్రీనివాసరావు, మోహన్ కుమార్, అతికానాజ్, రమణ నాయక్, ఆంజనేయ ప్రసాద్, వర్మ, స్వర్ణలత పాల్గొన్నారు. అధికారులు క్షుణ్ణంగా ప్రతి వాహనాన్ని పరిశీలించి, చట్టపరమైన నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ, ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా నిబంధనలను ఉల్లంఘించే వాహన యజమానులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఈ విధమైన తనిఖీలు మరింత కఠినంగా, నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు మరియు వాహన యజమానులు రవాణా శాఖ నిబంధనలను పాటించి, రహదారి భద్రతకు సహకరించాలని ఆయన కోరారు. ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అధికారులు పాల్గొన్నారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 12 ఏప్రిల్

తిరుపతి కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏప్రిల్ 13వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసు కోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## యనమల రామకృష్ణుడిని పరామర్శించిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు



కడప/అమరావతి ఏప్రిల్ 12 కదిలించే వార్త

మాజీ ఆర్థిక మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ను రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు ఆదివారం పరామర్శించారు.ఇటీవల అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన యనమల రామకృష్ణుడు వైద్యుల సూచన మేరకు స్టెంట్ వేయించుకున్నారు.శస్త్రచికిత్స అనంతరం వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్న ఆయనను ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసిన సానా సతీష్ బాబు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా యనమల రామకృష్ణుడు త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అందుతున్న వైద్య సేవలపై కూడా వివరాలు తెలుసుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా పలువురుని నాయకులు చేరిక

**- నగర అధ్యక్షులు గౌస్ పీర్**




**కడప ఏప్రిల్ 12 కదిలించే వార్త** కడప నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో కొత్తగా పలువురు ప్రతిష్ఠాత్మక వ్యక్తులు చేరారు. ఈ కార్యక్రమం కడప ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యయక్షుడు సయ్యద్ అన్వర్ సమక్షంలో జరిగింది.కడప నగరానికి చెందిన జమీల్, ఆరిఫ్, సుబ్హాని తదితరులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంలో, సయ్యద్ గౌస్ పీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పని చేయడం వల్ల, భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికతను కాపాడే క్రమంలో, ఇది ఒక్క కాంగ్రెస్ పార్టీనే భారతదేశంలో నిజమైన పోరాటం చేస్తున్నది అని తెలిపారు. ఈ పార్టీ మాత్రమే, ఏస్సీ , ఎస్టీ, ముస్లింలు, క్రిస్టియన్లు, మైనారిటీలు, బీసీలు వంటి వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా అండగా నిలుచే పార్టీ అని అన్నారు. అందుకే, మనందరూ కలసి, ఈ పోరాటంలో భాగమై, భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు కృషి చేయాలని తెలిపారు. హాజీ భాయ్ తో పాటు కడప నగర వైస్ ప్రెసిడెంట్లు జివి అంజన్ కుమార్, ఫజ్లుల్లా, సాదిక్ సోదాగర్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గుట్టుగా "బిజెపి ఓట్ల తొలగింపు పథకం" అమలు

**- ముస్లిం, దళితుల ప్రజాస్వామ్య ఆయుధం గల్లంతు**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం**



**కడప ఏప్రిల్ 12 కదిలించే వార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( ఓటర్ల పునః సమీక్ష) భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన ఓట్ల తొలగింపు పథకం గుట్టుగా అమలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీఖాన్ ధ్వజమెత్తారు. ప్రస్తుతం ఓటరు జాబితాలో ముస్లిం, దళితుల ఓట్లను తొలగించిన తరువాత ఎస్ఐఆర్ అమలు ప్రక్రియ ను ప్రారంభించారని ఆరోపించారు. కడపలోని తన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫాసిస్ట్ ప్రధాని నరేంద్ర మోడీ అడుగులకు మడుగులోత్తే సీఎం చంద్రబాబు బిజెపి పార్టీకి లబ్ధి చేకూర్చే విధంగా ఓట్ల తొలగింపు పథక మైన ఎస్ ఐ ఆర్ ను అమలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ రాజ్యాంగ విరుద్ధమైన ఓట్ల తొలగింపు పథకాన్ని అమలు చేయకూడదని కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండియా భాగస్వామ్య పక్షాలు రాష్ట్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.యస్. షర్మిల రెడ్డి కూడా ప్రభుత్వాన్ని ఎస్ఐఆర్ అమలు వద్దని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రజలు, ఓటర్లు ఓట్ల తొలగింపు పథకంగా ఎస్ ఐ ఆర్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. 2002వ సంవత్సరం ఓటర్ల జాబితా సవరణలను ప్రామాణికంగా తీసుకొని, దానిలో తమ ఓటు చూపించాల్సిందిగా బిఎల్ఓలు ఆదేశించడం విడ్డూరంగా ఉందన్నారు. దశాబ్దాల నుండి రాష్ట్రంలో పార్లమెంటు, శాసనసభ ఎన్నికల్లో చట్ట సభ్యులను ఎన్నుకున్న ఓటర్లను, ప్రస్తుతం మీరు ఓటరు కాదని పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. అంతే కాకుండా 15 ఏళ్ల నాటి ధ్రువీకరణ పత్రాలను అడగడం చట్ట విరుద్ధమన్నారు. భారతదేశ పౌరుడిగా గుర్తించి ఓటు హక్కు కల్పించిన కేంద్ర ఎన్నికల సంఘమే నీవు ఓటరు కాదు అని పేర్కొనడం చట్ట విరుద్ధమన్నారు. కేవలం భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారన్న రాజకీయ అక్కసు, శత్రుత్వంతో ఆయా వర్గాలు కులాలు, మతాల ఓట్ల తొలగింపు మాత్రమే ఎస్ ఐ ఆర్ ద్వారా ద్వారా అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పశ్చిమ బెంగాల్లో 32 శాతం ముస్లిం ఓట్లను తొలగించి సుమారు ఒక కోటికి పైగా ఓట్లు లేకుండా గల్లంతు చేశారన్నారు. అలాగే రాజకీయ కుట్ర కుతంత్రం ఓటు వేయరన్న భయం తో బీహార్, మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి తదితర రాష్ట్రాలలో లక్షలు, కోట్ల మేర ముస్లిం, దళితుల ఓట్లను మాత్రమే తొలగిస్తున్నా రని ఆరోపించారు. అందువల్ల ఈ పథకం పేరు ఓట్ల తొలగింపు పథకంగా ప్రజలు విమర్శిస్తున్నా రన్నారు. దశాబ్దాల తరబడి ఓటు హక్కు వినియోగిస్తున్న ఓటర్లను కూడా ఓటర్లు కాదని పేర్కొనడం దుర్మార్గమన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కొమ్ముకాస్తున్న సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసిపి నేత జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ దుర్మార్గపు ఓట్ల తొలగింపు పథకాన్ని ఆపకపోతే ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు వ్యతిరేకిస్తున్న ఎస్ఐఆర్ ను ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. కేవలం ఓట్ల తొలగింపు పథకంగా ఎస్ఐ ఆర్ ను అమలు చేయడం విడురంగా ఉందన్నారు.

# ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి), కడప -- 78వ వార్షికోత్సవ వేడుకలు

**కడప ఏప్రిల్ 12 కదిలించే వార్త**

ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి), కడప 78వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 13వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు రవీంద్రనాథ్ ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆర్జేడీసీఈ, కడప డా. కె. జ్ఞానేశ్వర్ హాజరుకానున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవికుమార్ అధ్యక్షత వహించనుండగా వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ ఉపాధ్యక్షులుగా వ్యవహరించనున్నారు. గౌరవ అతిథిగా సిపిడిసి కార్యదర్శి లైన్. కె. చిన్నప రెడ్డి పాల్గొననున్నారు.వార్షికోత్సవాలలో భాగంగా కల్చరల్ అండ్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడా విజేతలకు బహుమతి ప్రదానం

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులు హాజరై జయప్రదం చేయాలని ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు కోరారు.

# ఘనంగా విశిష్ట హిందీ ప్రతిభా రత్న పురస్కార్-2025 అవార్డుల ప్రదానోత్సవం అతిథిగా మొదటి అదనపు అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. సత్యవాణి, హిందీ ప్రముఖులు



**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :**

హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, కేంద్ర ప్రభుత్వ సహకార మరియు భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ తెలిపారు. హిందీ పోటీ పరీక్షలలో విజేతలైన విద్యార్థులకు మొదటి అదనపు అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.సత్యవాణి గారి చేతుల మీదుగా పతకాలను, ప్రమాణ పత్రాలను అందించడంతో పాటు హిందీ భాషాభివృద్ధినకు విశేష కృషి చేసిన హిందీ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రదానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, సామాజిక కార్యకర్తలకు, న్యాయవాదులకు ఘనంగా విశిష్ట హిందీ ప్రతిభా రత్న పురస్కార్-2025 అవార్డులతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పద్మజ, సునీత చౌదరీ, పద్మావతి, ఆర్ట్స్ కాలేజ్ హిందీ విభాగ అధ్యాపకులు ఎమ్.వి.ఎల్. నరసింహం, పి. సోమశేఖర్, హిందీ కన్వీనర్లు హాజీ కరీమ్, ఇంతియాజ్, హిందీ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, హిందీ భాషాభిమానులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. హిందీ సలహాకార సభ్యుడు ఎస్.గైబువల్లి ఆధ్వర్యంలో విశిష్ట హిందీ ప్రతిభా రత్న పురస్కార్-2025 అవార్డుల ప్రదానోత్సవం ఆర్ట్స్ కళాశాల డ్రామా హాలు నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు గౌరవ అతిథిగా మొదటి అదనపు అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. సత్యవాణి, ఆత్మీయ అతిథులుగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు మరియు గనుల మంత్రిత్వ శాఖ హిందీ సలహాకార సభ్యులు మిలంద్ ప్రకాశన్ అధినేత శృతికాంత్ భారతి, హైకోర్టు న్యాయవాది జె. వెంకటరామ్ నరసింహా రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా॥ పూజారి పద్మశ్రీ, కార్యక్రమ సంచాలకులు మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా జెడ్.పి. హైస్కూల్ గోళ్ళ ప్రధానోపాధ్యాయులు ఎమ్. ఎమ్.డి. అజ్మతుల్లా హాజరయ్యారు. కార్యక్రమములో ముందుగా అతిథుల ద్వార జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగినది. అతిథులకు ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్.గైబువల్లి మాట్లాడుచూ పాఠశాల స్థాయి నుండే హిందీ భాషా ప్రాముఖ్యతను తెలియజేయడం కొరకు 6వ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు వారి వారి పాఠశాలలో, కాలేజీలలోని హిందీ పాఠ్య పుస్తకాలలోని అంశాల మీద పాఠశాల స్థాయిలో, కాలేజీ స్థాయిలో మొదటి విడత పరీక్షను నిర్వహించడం జరిగినది. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన వారికి జిల్లా స్థాయిలో పోటీ పరీక్షలను నిర్వహించడం జరిగినదని తెలిపారు. హిందీ భాష మీద పట్టు సాధిస్తే దేశంలోనే కాకుండా విదేశాలలో కూడ ఉద్యోగ ఉపాధి పొందగలరని తెలిపారు. గౌరవ అతిథులు మొదటి అదనపు అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.సత్యవాణి మాట్లాడుచూ కార్యక్రమంలో మహిళల స్వశక్తి కనబడుతోందని హిందీ పోటీ పరీక్షలలో ఉమ్మడి అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు మరియు నెల్లూరు జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. హిందీ భాష రావడం వలన దేశంలో ఎక్కడైన జీవనోపాధి పొందవచ్చునని, ఈ కార్యక్రమం ఒక పండుగ వాతావరణంలో నిర్వహించినందుకు నిర్వాహకులు హిందీ సేవాసదన్ సభ్యులకు శుభాకాంక్షలు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి వాటర్ బెడ్స్ వితరణ

**- గోట్కూరులోని ఆనంద నిలయం(బెరాకా) వృద్ధాశ్రమానికి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐదు వాటర్ బెడ్స్‌అందజేశారు.**

**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :**

ఇటీవల వృద్ధాశ్రమానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా విజయ సాయికుమార్ దాదాపు 5 మంది వృద్దులు ఈ వేసవి తీవ్రత భరించలేక బెడ్ సోర్స్ తో ఇబ్బంది పడుతున్నారని గమనించి వారికి దాతల సహాయం తో వాటర్ బెడ్ ను అందజేశారు. ప్రస్తుతం వేసవి ఎండ తీవ్రతలు ఎంతమంది వృద్దులు రకరకాల రోగాల బారిన పడుతున్నారు వారిని ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరికి ఉందని, పిల్లల ప్రేమను పొందనీ వారికి ప్రేమను అందించాల్సిన అవసరం ఉందని డా విజయ సాయికుమార్ తెలిపారు. అమెరికాలో స్థిరపడ్డ ఎన్నారై సుభాష్ దీక్షిత్ తన తల్లి కీర్తిశేషులు పద్మావతి జ్ఞాపకార్థం ఈ వాటర్ బెడ్స్ కు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో దాత తండ్రి నాగరాజు, కుమార్తె షర్మిల అల్లుడు సాకేత్ కుమార్ హరీష్ కుమార్, సాయి ట్రస్ట్ రాఘవేంద్ర నరేష్ తెలుగుదేశం నాయకులు మల్లికార్జున పాల్గొన్నారు.



# పీవీకేకే ఐటీలో "సిస్గా - యువ లాంచ్ ప్యాడ్ -- మెగా జాబ్ మేళా 2026" విజయవంతం - 280 మందికి ఉద్యోగాలు






**అనంతపురం, విద్య, కదిలించే వార్త, ఏప్రిల్ 12** :అనంతపురంలోని పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో "యువ లాంచ్ ప్యాడ్ -- మెగా జాబ్ మేళా 2026" ఘనంగా నిర్వహించబడింది. ప్రముఖ సంస్థ SISGA Soft Technologies Pvt. Ltd. ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాకు యువత నుంచి విశేష స్పందన లభించింది. ఈ మేళాలో 700 మందికి పైగా అభ్యర్థులు పాల్గొనగా, వివిధ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలు నిర్వహించిన ఇంటర్వ్యూల ద్వారా మొత్తం 280 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ముఖ్యంగా TVS -- 25 మంది, KIA -- 9 మంది, Hetero Labs -- 7 మంది, Wipro Infrastructure -- 54 మంది, Triveni Supply Chain Solutions -- 45 eT+~, Vasavi Pipes Manufacturing -- 70 మంది, Assured Wealth Insurance -- 18 మందిలి ఎంపికయ్యారు. అలాగే *Radical Minds dŸ+dŸœýË Customer Suppor విభాగంలో 45 మంది, ఎ= విభాగంలో 7 మంది ఎంపికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ రెడ్డి హాజరై యువతను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అలాగే పీవీకేకే సంస్థ చైర్మన్ డా. పల్లె కిషోర్ పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యంతో కూడిన యువతను సంస్థలతో అనుసంధానించడం ఈ జాబ్ మేళా ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డీన్ డా.సంతోష్ రెడ్డి , ప్లేస్‌మెంట్ డీన్ డా. భాను కిరణ్ పాల్గొని ఈ జాబ్ మేళా విజయానికి కీలక పాత్ర వహించారు. ఈ మెగా జాబ్ మేళా ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

# అర్ధరాత్రి వేళ ...అనంత ఎస్పీ డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు... ఉల్లంఘనలపై చర్యలు... 34 డ్రంకన్ డ్రైవ్, 91 ఓపెన్ డ్రింకింగ్ కేసుల నమోదు

**- 'ఆపరేషన్ నైట్ సేఫ్టీ " కార్యక్రమంలో భాగంగా స్వయంగా పాల్గొని ప్రజల భద్రతను సమీక్షించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్**





**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :** జిల్లాలో రాత్రి భద్రతను పటిష్టం చేయడానికి " ఆపరేషన్ నైట్ సేఫ్టీ " కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా...అర్ధరాత్రి 12:30 గంటల సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్ కూడలి, శ్రీ కంఠం సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంతాలలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో తనిఖీలుడ్రంకన్ డ్రైవ్ పై చర్యలు తీసుకోవడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, నష్టాలపై అవగాహన చేసిన జిల్లా ఎస్పీ డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం గురించి వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. యువతకు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు.రాత్రి సమయంలో అనవసరంగా సంచరిస్తున్న వ్యక్తులను ఆపి విచారించారు. ప్రజల భద్రత దృష్ట్యా వారి వివరాలు నమోదు చేసి జాగ్రత్తలు సూచించారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ప్రజలు భయపడకుండా సురక్షితంగా సంచరించేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యలపై ఆదేశాలు... అర్ధరాత్రి అవసరం ఉన్న వారు మాత్రమే బయట రాకపోకలు జరపాలని సూచన జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా...పెట్రోలింగ్ వాహనాల నిరంతర సంచారం కొనసాగించాలని ఆదేశాలు ప్రతి కీలక ప్రాంతంలో బీట్ కానిస్టేబుళ్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలుమహిళల భద్రతకు ప్రాధాన్యత... బందోబస్తు పోలీసులు రాత్రి వేళల్లో చురుకుగా పనిచేయాలని సూచనలు ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ప్రత్యక్షంగా సీసీటీవీ కెమెరాల పనితీరు పరిశీలన...లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని అధికారులకు ఆదేశాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కఠినంగా నిర్వహించాలని... అనవసరంగా తిరగాడే యువకుల తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ చేయాలని పేర్కొన్న ఎస్పీ నగరంలో నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతాభావం పెంపు లక్ష్యంగా రాత్రి వేళ భద్రత కోసం ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేసిన జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి : అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

# ధర్మవరం లో మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో నిర్వహిస్తున్న ఉచిత కంటి శిబిరం ఐదవ రోజు విశేష స్పందన

**- మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో నిర్వహిస్తున్న ఉచిత కంటి శిబిరం 5వ రోజు కూడా విజయవంతంగా కొనసాగింది.**

**- కంటి ఆపరేషన్లు పొందిన రోగులతో మంత్రి సత్య కుమార్ యాదవ్ వీడియో కాల్ ముచ్చట**

**- 40 మందికి విజయవంతమైన కంటి ఆపరేషన్లు -- మంత్రి అభినందనలు**

**- రోగుల ఆనందమే నాకు ప్రేరణ -- మంత్రి సత్య కుమార్ యాదవ్**

**- ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం మా లక్ష్యం -- మంత్రి సత్య కుమార్**

**- ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరిస్తాం -- మంత్రి సత్య కుమార్**

**- ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందించడమే నా ధ్యేయం -- మంత్రి సత్య కుమార్**

**- కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు -- వైద్యుల సూచన**




**ధర్మవరం, కదిలించే వార్త, ఏప్రిల్ 12:--** ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్, చేపట్టిన చర్యలు సానుకూల ఫలితాలను అందిస్తున్నాయి మంత్రి కార్యాలయం పేర్కొంది. మంత్రి చొరవతో సంస్కృతి సేవా సమితి సహకారంతో, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ (ఘఖఅఝతీఝ చీవ్ష్ర్తఝశ్రీఝఖ్ఝ -- ఖూూా) ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ (వీజుూఖ) ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరం ఐదవ రోజు కూడా ఆదివారం విశేష స్పందనతో కొనసాగింది. ఈ శిబిరం ద్వారా ఇప్పటికే అనేక మంది కంటి సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందుతున్నారు. గత నాలుగు రోజులుగా నిర్వహించిన పరీక్షల్లో కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలకు ఎంపికైన వారిలో 40 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్, వీడియో కాల్ ద్వారా శస్త్రచికిత్సలు పూర్తి చేసుకున్న రోగులతో మరియు శంకర నేత్రాలయ వైద్య సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ, శస్త్రచికిత్సల అనంతరం వారి అనుభవాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కంటి చూపు తిరిగి పొందిన ఆనందాన్ని వ్యక్తం చేసిన రోగులతో ముచ్చటిస్తూ, వారి సంతృప్తి తనకు మరింత ప్రేరణనిస్తుందని మంత్రి పేర్కొన్నారు. అలాగే శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని అభినందిస్తూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వారు చూపుతున్న అంకితభావాన్ని ప్రశంసించారు. ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలనే దిశగా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి కొనసాగుతుందని మంత్రి తెలిపారు. అదేవిధంగా ఐదవ రోజు నిర్వహించిన పరీక్షల్లో మొత్తం 99 మంది రోగులు పాల్గొనగా, అందులో 25 మందిని కంటిశుక్లం శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ ఎంపికైన వారికి ఈనెల 16వ తేదీ వరకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించబడతాయని వెల్లడించింది. అదనంగా వివిధ దృష్టి లోపాలతో బాధపడుతున్న 20 మందిని మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు పేర్కొంది. ఈ శిబిరం ద్వారా ప్రజల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోందని, ముఖ్యంగా పేద మరియు వృద్ధులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారిందని నిర్వాహకులు తెలిపారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్య రంగంలో మరింత విస్తృత మార్పులు తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించనున్నాయని మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎం.ఈ.ఎస్.యు భాను ప్రకాష్ రెడ్డి, శంకర నేత్రాలయ ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, సోమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# IPL సీజన్ నేపథ్యంలో... జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేక నిఘా... పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్**

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :

ప్రస్తుతం జరుగుతున్న ఖూా మ్యాచ్‌ల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, క్రికెట్ బెట్టింగ్‌లపై హెచ్చరికలు జారీ చేశారు. ఐపీఎల్‌ను ఆసరాగా తీసుకుని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రూపాల్లో విస్తరించకుండా బెట్టింగ్ ముఠాలను పూర్తిగా అణచివేయడానికి జిల్లా పోలీస్ శాఖ సమగ్ర చర్యలు చేపట్టిందన్నారు. సులభంగా డబ్బు వస్తుందనే మాయలో పడితే అది కేవలం నష్టం మాత్రమే కాదు---వ్యక్తిగత జీవితం, కుటుంబ స్థిరత్వం, భవిష్యత్తు అవకాశాలన్నీ ప్రమాదంలో పడతాయని స్పష్టం చేశారు. బెట్టింగ్ వ్యసనం అప్పులు, బెదిరింపులు, మానసిక ఒత్తిడి, నేర సంబంధాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. హైటెక్ నిఘా -- బెట్టింగ్ నెట్‌వర్క్‌లపై డిజిటల్ వార్ జిల్లాలో అక్రమ క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నాం ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లు, డార్క్ వెబ్ కార్యకలాపాలపై సైబర్ బృందాలు నిరంతర నిఘా నిర్వహిస్తున్నాయి. బాల్-టు-బాల్ బెట్టింగ్ జరిగే ప్లాట్‌ఫార్మ్‌లలో ట్రాన్సాక్షన్ ప్యాటర్న్‌లను విశ్లేషించి అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తిస్తున్నాం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫార్మ్‌లలో బెట్టింగ్ ప్రచారాలను ట్రాక్ చేసి చర్యలు తీసుకుంటాం. అనుమానాస్పద ప్రదేశాలు, హాట్‌స్పాట్‌లలో సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణతో పాటు గ్రౌండ్ లెవెల్ ఇన్ఫార్మేషన్ సేకరణ. క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు : క్రికెట్ బెట్టింగ్‌లో పాల్గొన్నా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఆంధ్రప్రదేశ్ జూద చట్టం ప్రకారం... క్రిమినల్ కేసులు నమోదు, అరెస్టులు, సస్పెక్ట్ షీట్లు ఓపెన్, బ్యాంక్ ఖాతాల ఫ్రీజ్, డిజిటల్ పరికరాల స్వాధీనంతో పాటు భవిష్యత్తులో ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో నిరంతర తనిఖీలు కొనసాగుతున్నాయని, ఎవరైనా అక్రమంగా బెట్టింగ్ నిర్వహించినా ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై కచ్చితమైన పర్యవేక్షణ ఉంచాలని, యువత తమ భవిష్యత్తును కాపాడుకునేలా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి : మీ పరిసరాల్లో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు గమనించినా, ఆన్‌లైన్ ద్వారా జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.

# రెడ్డివారి కుంట చెరువు మరమ్మతు పనులు మరో నెలలోగా పూర్తి చేయాలి

**- అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- చెరువు మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత**

**- హంద్రీనీవా ద్వారా చెరువుకు నీరు అందించేలా ప్రణాళికలు**



రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :

కనగానపల్లి మండల కేంద్రంలోని రెడ్డి వారి కుంట చెరువు మరమత్తు పనులు నెలలోగా పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఆదివారం ఆమె చెరువు మరమ్మతుపనులను అధికారులతో కలిసి పరిశీలించారు. 2024లో అక్టోబర్ 21న కురిసిన అతి భారీ వర్షాలకు ఈ చెరువు తెగిపోగా.. చెరువు మరమ్మతులకు డీఎంఎఫ్ గ్రాంట్ 86లక్షలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన పనులను మార్చి 17న ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ఈ నేపథ్యంలో చెరువు మరమ్మతు పనులను ఆమె ఆదివారం పరిశీలించారు. పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. ఇప్పటికే 30 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు వివరించారు. మిగిలిన పనులు కూడా నెలలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పనులు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. కట్ట నిర్మాణం, రివిటింగ్ లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తూముల రిపేరీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో వర్షాలు వచ్చినప్పుడు చెరువు తెగిపోయి చాలా నష్టం వాటిల్లిందని.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు హంద్రీనీవా కాలువ నుంచి చెరువుకు నీరు అందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రూ.9.5 లక్షలతో ఈ పనులు మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఆ పనులు కూడా పూర్తి చేస్తే చెరువుకు నీరు ప్రతి ఏటా అందుతుందన్నారు.

# ఈనెల 13న జిల్లాలోని కలెక్టరేట్‌లో "రెవెన్యూ క్లినిక్స్" ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్**



పుట్టపర్తి కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :

ఈనెల 13న సోమవారం జిల్లా నందలి కలెక్టరేట్‌లో "రెవెన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి, భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ శనివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం, కదిరి మరియు మడకశిర డివిజన్లకు చెందిన అధికారులు కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తారు. ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కరించేలా ఈ కార్యక్రమం చేపట్టబడుతుంది."ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూములు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే వివిధ భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.

**ఏ.శ్యాంప్రసాద్,**

**జిల్లా కలెక్టర్,**

**శ్రీ సత్య సాయి జిల్లా**

# పేదలను కార్పొరేట్లకు తాకట్టు పెడతామంటే ఎలా..?

- ఉపాధి హామీ పథకం నిర్వీర్యంలో కుట్ర కోణం..
- దక్షిణాది రాష్ట్రాలన్నీ అసెంబ్లీలో తీర్మానం చేస్తే...
- ఎన్డీఏ లో కీలకంగా ఉన్న చంద్రబాబు నాయుడు ఎందుకు మౌనంగా ఉన్నారు..
- పేదల పక్షాన పోరాటం చేస్తున్న సిపిఐ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘానికి వైసిపి సంపూర్ణ మద్దతు...
- ఎన్డీఏ తీరును తూర్పారబట్టిన వైసిపి బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్
- పేదల కడుపు కొడతామంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపేక్షించదని వ్యాఖ్య





**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :**
లక్షలాదిమంది పేదల ఆకలి దప్పులు తీరుస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమక్రమంగా నిర్వీర్యం చేసి, తిరిగి పేదలను మెట్రోపాలిన్ సిటీలకు వలస వెళ్లేలా చేయడం ద్వారా ఎన్ డి ఏ ప్రభుత్వం కార్పొరేట్లకు తాకట్టు పెడతామంటే ఎలా..? ఇంతటి కుట్ర కోణం దాగి ఉన్న వి బి జి రాంజీ చట్టం పథకాన్ని రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏ విధంగా సమర్థిస్తుందని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ ప్రశ్నించారు. పేదల పక్షాన పోరాడుతూ.. సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య ఏపీ వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమానికి రమేష్ గౌడ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ... కరవు కాటకాలతో లక్షలాదిమంది పేదలు తమ కుటుంబాలను బ్రతికించుకునేందుకు సొంత గ్రామాలను వదిలి గ్రామాలన్ని బోసిపోతుంటే.. గ్రామ స్వరాజ్యం తీసుకురావాలన్న మహాత్మా గాంధీ సంకల్పాన్ని సాకారం చేసేందుకు అప్పటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అనంతపురం జిల్లా బండ్లపల్లి లో అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ, నాటి ముఖ్యమంత్రి ప్రియతమ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల హర్షధ్వానాల మధ్య ఈ పథకాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారన్నారు. అప్పటినుండి గ్రామాలు వలసలకు దూరంగా పచ్చటి వాతావరణాన్ని రంగరించుకొని, తిరిగి గ్రామ స్వరాజ్యం వైపు పయనిస్తే.. వలసలు లేక మెట్రో సిటీలలోని కార్పొరేట్ల ప్రయోజనాలు ఏమవుతాయో అన్న బెంగతో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం క్రమక్రమంగా ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు పూనుకుందని దుయ్యబట్టారు. ఇప్పటికే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ.. యధావిధిగా కేంద్రం వాటా 90 శాతం కేటాయించాలని, ఒత్తిడి తెస్తూ.. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక అసెంబ్లీలలో ఆయా ప్రభుత్వాలు తీర్మానాలు చేస్తే.. ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరవేక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏ గుడ్డి గుర్రాలకు పళ్ళు తోముతున్నారని రమేష్ గౌడ్ ఘాటుగా ప్రశ్నించారు. పేదల కడుపు కొట్టే కార్యక్రమాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ఉపేక్షించదని, ఎన్డీఏ ప్రభుత్వ తీరును తూర్పారబడుతూనే.. పేదల పక్షాన పోరాడుతున్న సిపిఐ పార్టీకి సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ.. తాము సైతం ఈ పోరు బాటలో భాగస్వాములమవుతామని రమేష్ గౌడ్ విస్పష్టం చేశారు.


# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- : ఈనెల 13వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ

- : రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :-** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.–అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.ఈనెల 13వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :- ఈనెల 13వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గ్రంథాలయ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి -

## - లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉగ్ర ఆందోళనలు : సిఐటియు హెచ్చరిక

**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :**
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, గ్రంథాలయ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలు, పెన్షన్లు వెంటనే విడుదల చేయాలని, లైబ్రరీ సెస్ నిధులను నేరుగా గ్రంథాలయ శాఖకు బదిలీ చేసే విధానం అమలు చేయాలని, గ్రంథాలయ వ్యవస్థకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని ఘాటుగా హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు, సామాన్య ప్రజలకు విజ్ఞాన కేంద్రాలుగా సేవలందిస్తున్నాయి. అయితే ఈ విజ్ఞాన భాండాగారాలను నడిపిస్తున్న ఉద్యోగులు నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడం అత్యంత ఆందోళనకర విషయం.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 600 మంది గ్రంథాలయ ఉద్యోగులు,

అలాగే పెన్షనర్లు గత మూడు నెలలుగా జీతాలు, పెన్షన్లు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక జిల్లా స్థాయిలోనే సుమారు 70 గ్రంథాలయాల్లో పనిచేస్తున్న రెగ్యులర్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది మరియు పెన్షనర్లు జీవన పోరాటం చేస్తున్నారు.ఈ సంక్షోభానికి ప్రధాన కారణం ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపుల్లో ఉన్న తీవ్ర లోపమే. ఏటా సుమారు రూ.125 కోట్లు అవసరమైన చోట ప్రభుత్వం కేవలం రూ.25 కోట్లు మాత్రమే కేటాయించడం వల్ల దాదాపు 80% నిధుల లోటు ఏర్పడింది. దీనివల్ల మొత్తం గ్రంథాలయ వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం నెలకొంది.ఇంకా, స్థానిక సంస్థలు వసూలు చేస్తున్న 'లైబ్రరీ సెస్' నిధులు గ్రంథాలయ సంస్థలకు సకాలంలో అందకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చింది. కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోవడంతో ఉద్యోగులు రెండు వైపులా నష్టపోతున్నారు.

జీతాలు లేకపోవడంతో ఉద్యోగులు కుటుంబ పోషణ, పిల్లల విద్య, వైద్య ఖర్చుల కోసం అప్పుల పాలవుతున్నారు. ముఖ్యంగా అవుట్‌సోర్సింగ్ సిబ్బంది మరియు పెన్షనర్లు అత్యంత దారుణ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే, అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, కార్మిక సంఘాలను ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు నిర్వహిస్తామని సిఐటియు స్పష్టం చేసింది.గ్రంథాలయాలను కాపాడటం అంటే విజ్ఞానాన్ని కాపాడటమే --- ప్రభుత్వం వెంటనే స్పందించాలి!

# ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (గ్రూఖీ) ఉమ్మడి కర్నూల్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

- PSF జిల్లా ప్రధాన కార్యదర్శిగా విజయ్ కుమార్

- PSF జిల్లా అధ్యక్షుడుగా వినోద్

**కర్నూల్, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :**
కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు నందు దేవాన్ష్ అధ్యక్షతన సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా PSF రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అబ్దుల్ ఆలంగ్రూఖీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రతిభా భారతి, హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, పల్లెటూర్ల నుంచి ఎమ్మిగనూరు కి వచ్చే విద్యార్థులకు సరైన సమయానికి బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ వసతి గృహాలు శాశ్వత భవనాలు నిర్మించాలని. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు ముందస్తు బ్యానర్లు ప్రచారాలు కరపత్రాలతో ఇంటింటి క్యాంపెయినింగ్ ను నిర్వహిస్తున్న టువంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ గా డిమాండ్ చేస్తున్నాం.ఈ





కార్యక్రమంలో ఉపేంద్ర,సంతోష్, బాలు,వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

KURNOOL







PSF

# అభివృద్ధి పనులను పరిశీలించిన దేవినేని నవీన్

- ఎమ్మెల్యే అమిలినేని స్వంత నిధులతో జరుగుతున్న వాల్మీకి, గాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాల ఏర్పాటు పనులును పరిశీలన





కళ్యాణదుర్గం, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :
కళ్యాణదుర్గం పట్టణంలో జిల్లాలో ఎక్కడా లేని విధంగా మహర్షి వాల్మీకి కాంస్య విగ్రహ ఏర్పాటును ఎమ్మెల్యే అమిలినేని తన స్వంత నిధులు 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న పనులను పరిశీలించి పలు సూచనలు చేసి పనులను వేగంగా త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించి, అనంతరం గాంధీ కూడలిలో మాహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహాల ఏర్పాటు స్థలంలో ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసేలా కొలతలు వేయించి పనులు ప్రారంభించాలని సూచించిన టీడీపీ నాయకుడు దేవినేని నవీన్. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు మాదినేని మురళి, అనుంపల్లి వెంకటేషులు, శ్రీనివాసులు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆట.. వేట.. చివరకు కన్నీటి మూట!

- క్రికెట్ బెట్టింగ్ మాయాజాలంపై అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, ప్రత్యేక కథనం.



మదనపల్లి, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 12: అది ఒక మధ్యతరగతి గడప. ఆ ఇంట్లో పండుగ వాతావరణం ఉండాలి. కానీ, అక్కడ నిశ్శబ్దం రాజ్యమేలుతోంది. కారణం.. ఆ ఇంటి ఆశల దీపం, ఒక యువకుడు 'క్రికెట్ బెట్టింగ్' అనే మాయలో పడి తన జీవితాన్ని, తన తల్లిదండ్రుల పరువును పందెంగా పెట్టాడు. మొన్నటిదాకా ఫోన్ లో సిక్సర్ కొడితే చిందులేసిన ఆ యువకుడు, ఈరోజు అప్పుల వాళ్ల భయంతో ఎక్కడికో పారిపోయాడు. ఇది ఎక్కడో ఒకచోట ప్రతిరోజూ వినిపిస్తున్న మూగ రోదన.ఈ ఐపీఎల్ సీజన్ లో సరదా పేరుతో మొదలయ్యే ఈ 'బెట్టింగ్' వ్యసనం, చివరకు ఎలా ఒక మనిషిని నేరస్థుడిగా మారుస్తుందో అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ జిల్లా ప్రజలను అప్రమత్తం చేస్తూ కళ్లు తెరిపించే వాస్తవాలను వివరించారు.గతంలో జూదం అంటే వీధి చివరన రహస్యంగా ఆడేవారు. కానీ ఇప్పుడు మీ బిడ్డ చేతిలో ఉన్న సెల్‌ఫోనే ఒక ప్రమాదకరమైన జూదశాలగా మారింది.ఒక యాప్ డౌన్‌లోడ్ చేస్తారు. ఎవరో అపరిచితుడు పంపే లింక్ ద్వారా వందలు వేలు గెలుస్తారు. ఇదే బానిసను చేసే 'గాలం'.గెలిచిన డబ్బుతో విలాసాలకు అలవాటు పడతారు. ఒక్కసారి ఓడిపోగానే, ఆ డబ్బును తిరిగి సంపాదించాలనే కసితో తల్లిదండ్రుల నగలు, ఆస్తులు తాకట్టు పెడతారు.అప్పులు తీర్చలేక దొంగతనాలు, సైబర్ నేరాలు లేదా ఆత్మహత్యలకు పాల్పడతారు.మీ అబ్బాయి ఫోన్ లో ఏమి చూస్తున్నాడు? మ్యాచ్ జరుగుతున్నప్పుడు విపరీతమైన టెన్షన్ పడుతున్నాడా? అకస్మాత్తుగా డబ్బుల కోసం అబద్ధాలు చెబుతున్నాడా? అయితే అతను ప్రమాదంలో ఉన్నట్టే! "మీ పిల్లల చేతికి ఫోన్ ఇచ్చేముందు, అది వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతుందో లేక మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తుందో గమనించండి" అని ఎస్పీ హెచ్చరించారు."యువతా..! మేము కేవలం మైదానంలోనే కాదు.. మీ ఫోన్ లోని డేటాలో కూడా నిఘా ఉంచాం" అని ఎస్పీ స్పష్టం చేశారు.జిల్లా సైబర్ క్రైమ్ విభాగం బెట్టింగ్ వెబ్‌సైట్లను, అక్రమ లావాదేవీలను నిరంతరం గమనిస్తోంది.బెట్టింగ్ కేసులో చిక్కుకుంటే క్రిమినల్ రికార్డు నమోదవుతుంది. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగాలు రావు, విదేశాలకు వెళ్లే పాస్‌పోర్ట్ దొరకదు. చదువుకున్న చదువు బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది.బుకీల మీద, వాట్సాప్ గ్రూపుల మీద నిరంతరం నిఘా ఉంచాం. నేరం రుజువైతే జైలు శిక్ష తప్పదు.యువతకు ఎస్పీ సూటి ప్రశ్న:"ఒక్క నిమిషం ఆలోచించండి.. మీరు పందెం కాసే ప్రతి రూపాయి మీ తండ్రి చెమట చుక్క లేదా మీ తల్లి కళ్లలోని ఆశ. ఎవరో బుకీ మీ డబ్బుతో మేడలు కట్టుకుంటుంటే, మీరు మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోవాలా? ఆటను ఆటలాగే చూడండి.. దాన్ని జీవితాన్ని చిన్నాభిన్నం చేసే జూదంగా మార్చకండి." అని ఎస్పీ యువతకు సందేశం ఇచ్చారు. జిల్లా ప్రజలారా..! మీ వీధిలో లేదా గ్రామంలో బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. మీ వివరాలు రహస్యంగా ఉంచబడతాయి.

# ఈ నెల 13 న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- అర్జీలను »»meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు
- అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు
- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



పుట్టపర్తి కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :ఈ నెల 13న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా '»meekosam. ap.gov.in లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరి ష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఢిల్లీకి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్









**ఢిల్లీ, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :**
ఢిల్లీకి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. నారా లోకేష్‌కు స్వాగతం పలికిన టీడీపీ ఎంపీలు. రేపు మధ్యాహ్నం ఎన్డీఏ ఎంపీలతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవనున్న మంత్రి నారా లోకేష్. అమరావతి బిల్లుకు ఆమోదం తెలిపినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలియజేయనున్న మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ ఎంపీలు.

# "సంధ్యా పరంపర" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ డిఆర్ఓ






**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 12 :**
అనంతపురం పట్టణంలోని కృష్ణ కళామందిరంలో శ్రీమతి సంధ్యా మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన "సంధ్యా పరంపర" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నాను.ఈ సందర్భంగా జిల్లాలో దాదాపు పదివేల మంది శిష్యులను నాట్య కళలో తీర్చిదిద్దిన శ్రీమతి సంధ్యా మూర్తి ని అభినందించాను. పిల్లల అభివృద్ధిలో విద్యతో పాటు నాట్యం, సంగీతం వంటి సాంస్కృతిక కళలను నేర్పించడం ఎంతో అవసరం. ఇవి పిల్లల్లో మానసిక, శారీరక సామర్థ్యాలను పెంచి భవిష్యత్తులో ఉన్నత అవకాశాలకు దోహదపడతాయి.నృత్య కళాభివృద్ధికి కృషి చేస్తున్న సంధ్యా మూర్తి మరియు శ్రీ నిత్య కళానిలయం చేస్తున్న సేవలు అభినందనీయం.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ మలోల, నాగ సాయి హిమజ, ఆల్ ఇండియా రేడియో హారిక, పిల్లల తల్లిదండ్రులు మరియు కళాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీమిండియా బ్యాటింగ్ సంక్షోభం..టెస్ట్ జట్టుకు సంజీవనిలా మారబోతున్న నలుగురు యంగ్ ప్లేయర్స్



భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3–0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3–0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారిస్తే అనేకమంది యువ ఆటగాళ్లు నిలకడగా భారీ పరుగులు చేస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఈ ఆటగాళ్లు కేవలం స్పిన్నర్లను మాత్రమే కాదు, వేగవంతమైన పేస్ బౌలింగ్‌ను కూడా తమ అద్భుతమైన టెక్నిక్, సహనంతో ఎదుర్కోగలరు. ఈ యువకులకు అవకాశం ఇస్తే, టీమిండియా బ్యాటింగ్ లైనప్‌కు కొత్త బలం చేకూరుతుంది. టెస్ట్ జట్టులో మార్పు తీసుకురాగల నలుగురు ముఖ్యమైన ఆటగాళ్లు ఎవరో తెలుసుకుందాం 1. రవిచంద్రన్ స్మరణ్ కేవలం 22 సంవత్సరాల వయసులోనే రవిచంద్రన్ స్మరణ్ దేశవాళీ క్రికెట్‌లో పెద్ద పేరు సంపాదించుకున్నాడు. 2024 లో తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఈ ఆటగాడు కేవలం 19 ఇన్నింగ్స్‌లలో 1179 పరుగులు చేశాడు. అతని బ్యాటింగ్ సగటు 78 కంటే ఎక్కువ ఉంది. అంటే అతను క్రీజ్‌లో ఎక్కువ సేపు నిలబడి ఆడగలడని అర్థం.

ఇప్పటివరకు నాలుగు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు నమోదు చేసుకున్నాడు. నాల్గవ స్థానంలో అతని బలమైన బ్యాటింగ్ టీమిండియా మిడిల్ ఆర్డర్‌కు పెద్ద ఉపశమనం ఇవ్వగలదు. 2. యశ్ ధుల్ అండర్–19 ప్రపంచ కప్‌ను భారత్‌కు అందించిన కెప్టెన్ యశ్ ధుల్ ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లోనూ తనదైన ముద్ర వేస్తున్నాడు. అతను ఇప్పటివరకు ఆడిన 38 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 47 సగటుతో 2777 పరుగులు చేశాడు. 9 సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు చేసిన యశ్ బలంగా, సహనంతో కూడిన బ్యాటర్‌గా పేరు పొందాడు. టెస్ట్ క్రికెట్‌లో నెమ్మదిగా ఉండే, సవాలుతో కూడిన పిచ్‌లలో అతను జట్టుకు విలువైన ఆటగాడు కాగలడు.3. యశ్ రాథోడ్‌గత రంజీ సీజన్‌లో విదర్భ జట్టును ఛాంపియన్‌గా నిలపడంలో ముఖ్య పాత్ర పోషించిన యశ్ రాథోర్, ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో నమ్మదగిన బ్యాటర్లలో ఒకరిగా పరిగణించబడుతున్నాడు. 25 ఏళ్ల యశ్ 27 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 61 కంటే ఎక్కువ సగటుతో 2449 పరుగులు చేశాడు. అతని 9 సెంచరీలు అతని అద్భుత ప్రదర్శనను తెలియజేస్తాయి. మిడిల్ ఆర్డర్‌లో అతను లాంగ్ ఇన్నింగ్స్‌లు ఆడగల కెపాసిటీ కలిగి ఉన్నాడు.

4. రింకూ సింగ్ సాధారణంగా టీ20 ఫార్మాట్‌లో తన ఫినిషింగ్ నైపుణ్యం, భారీ సిక్సర్‌ల కోసం రింకూ సింగ్‌ను గుర్తుంచుకుంటారు. అయితే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అతని రికార్డు మరింత అద్భుతంగా ఉంది. రింకూ 52 మ్యాచ్‌లలో 59 కంటే ఎక్కువ సగటుతో 3677 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు, 22 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని అద్భుతమైన టెక్నిక్, నిగ్రహం అతన్ని టెస్ట్ జట్టులో స్థానం దక్కించుకోవడానికి బలమైన పోటీదారుడిని చేశాయి.

## స్మృతి కాబోయేవాడితో ఉన్న ఈ అమ్మాయ్ ఎవరు.! పలాష్ ఇంత పెద్ద చీటరా.? వైరల్ ఫోటోలు



భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. పెళ్లి వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి గుండెపోటు లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే ఇప్పుడు కొత్త ట్విస్ట్ బయటపడింది. భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. పెళ్లి వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి గుండెపోటు లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో పెళ్లిని వాయిదా వేసుకున్నారు స్మృతి మంధాన. పెళ్లి కొడుకు తరపున వారు చెప్పినా ఆమె తండ్రి ఆరోగ్యమే ముఖ్యమని చెప్పడంతో.. పెళ్లి ఆగిపోయింది. అయితే అదేరోజు రాత్రి పలాశ్ ముచ్చల్ కూడా అనారోగ్యానికి గురవడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. వైరల్ ఇన్ఫెక్షన్, అసిడిటీ వల్ల అతడు ఇబ్బంది పడ్డాడని వైద్యులు వెల్లడించారు. చికిత్స అనంతరం పలాశ్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. అయితే ఈ విషయానికి సంబంధించి పలాశ్ సోదరి పలాక్ ముచ్చల్ ఇన్‌స్టా వేదికగా స్టోరీ షేర్ చేశారు. 'స్మృతి మంధాన నాన్నగారికి అనారోగ్యం కారణంగా, మంధాన, పలాశ్ వివాహం ప్రస్తుతానికి ఆగిపోయింది. ఈ సమయంలో అందరూ ఇరు కుటుంబాల ప్రైవసీని గౌరవించాలని కోరుతున్నానంటూ పోస్ట్ చేశారు.

## ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కట్ చేస్తే.. 9 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌలర్ల నడ్డి విరిచాడు.. ఎవరీ ప్లేయర్.?




ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కానీ విదేశీ టోర్నీలలో మాత్రం తన సత్తా చాటాడు. ఇది అటుంచితే కెప్టెన్ గా మాత్రం విఫలమయ్యాడు. ఆడిన 4 మ్యాచ్ లలోనూ ఓటమిపాలై.. పేలవ ప్రదర్శన కనబరిచింది. మరి ఆ స్టోరీ ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా. ఓ సారి లుక్కేయండి.ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కట్ చేస్తే.. 9 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌలర్ల నడ్డి విరిచాడు.. ఎవరీ ప్లేయర్.?ప్రపంచంలోనే రిచ్చెస్ట్ క్రికెట్ లీగ్ అంటేనే ఠక్కున మైండ్‌లోకి వచ్చేది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్). ఈ లీగ్‌లో ఆడాలని ప్రతీ విదేశీ ప్లేయర్ ఉవ్విళ్ళూరుతుంటారు. అయితే ఇంగ్లాండ్ ప్లేయర్స్ మాత్రం కొంచెం డిఫెరెంట్. తమ దేశానికే ప్రాతినిధ్యం ఇస్తామని.. అదే మా ఫస్ట్ ప్రయారిటీ అంటూ వేలంలో అమ్ముడుపోయినా లీగ్ నుంచి అడ్డంగా వైదొలుగుతుంటారు. ఆ కోవకు చెందిన ప్లేయర్ ఇంగ్లాండ్ మాజీ ఓపెనర్ జాసన్ రాయ్. ప్రస్తుతం ఐపీఎల్‌లో జాసన్ రాయ్‌పై రెండేళ్ల బ్యాన్ ఉంది. అయితే మనోడు విదేశీ లీగ్స్‌లో మాత్రం తన సత్తా చాటుతున్నాడు. ప్రస్తుతం అబుదాబీ వేదికగా టీ10 లీగ్ జరుగుతోంది. ఇందులో జాసన్ రాయ్ రాయల్ చాంప్స్ తరపున బరిలోకి దిగాడు. అంతేకాదు ఆ జట్టుకు సారధ్య బాధ్యతలు కూడా చేపట్టాడు. పలు మ్యాచ్‌లలో కెప్టెన్ ఇన్నింగ్స్‌లు ఆడాడు గానీ.. తన జట్టుకు విజయాలు అందించడంలో విఫలమయ్యాడు. మొత్తంగా ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 96 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతడి స్ట్రైక్ రేటు 162.71గా ఉంది. ఈ విధ్వంసకర ఓపెనర్ బ్యాట్‌తో తన ప్రతాపం చూపించినా.. కెప్టెన్‌గా విఫలమయ్యాడు. రాయల్ చాంప్స్ ఆడిన 4 మ్యాచ్‌లలో అన్నింటా ఓడిపోయి.. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. కాగా, జాసన్ రాయ్ గతంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే.

## మా దగ్గర కోచ్ ఉద్యోగం ఖాళీ లేదు.. గౌతమ్ గంభీర్ కోచింగ్ పై ఐస్‌లాండ్ క్రికెట్ దారుణమైన సెటైర్



భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ టెస్ట్ క్రికెట్ ప్రదర్శన బాగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శల పరంపరలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా పాలుపంచుకుంది. తమ %ఖ% ఖాతాలో.. అభిమానుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. మా దేశానికి కోచ్‌గా ఉండటానికి గంభీర్‌ను పిలవడం లేదు. భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ టెస్ట్ క్రికెట్ ప్రదర్శన బాగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శల పరంపరలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా పాలుపంచుకుంది. తమ %ఖ% ఖాతాలో.. అభిమానుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. మా దేశానికి కోచ్‌గా ఉండటానికి గంభీర్‌ను పిలవడం లేదు. మా కోచ్ చాలా మంచివారు. మా జట్టు 2025లో 75% మ్యాచ్‌లు గెలిచింది అని వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. గంభీర్ టెస్ట్ సమస్యలు ఇప్పుడు దేశంలోనే కాక, ప్రపంచవ్యాప్తంగా జోక్‌గా మారాయని ఈ పోస్ట్ స్పష్టం చేసింది.2024 మధ్యలో భారత జట్టు కోచ్‌గా గంభీర్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి అతని టెస్ట్ రికార్డు ప్రశ్నార్థకంగా మారింది. అతని కోచింగ్‌లో భారత్ 12 ఏళ్లలో మొదటిసారిగా స్వదేశంలో న్యూజిలాండ్‌పై 0–3 వైట్‌వాష్‌తో ఓడిపోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో బోర్డర్–గవాస్కర్ ట్రోఫీని 1–3 తేడాతో కోల్పోయింది. గణాంకాలు చూస్తే గంభీర్ ఆధ్వర్యంలో ఆడిన 18 టెస్ట్ మ్యాచ్‌లలో భారత్ కేవలం 7 విజయాలు, 9 ఓటములు నమోదు చేసింది. ప్రస్తుతం సౌతాఫ్రికా సిరీస్‌లో కూడా దాదాపు ఓటమి అంచున ఉంది. ఈ వరుస ఓటములకు కారణం సరైన ఆటగాళ్ల ఎంపిక లేకపోవడం, గందరగోళమైన వ్యూహాలు, బ్యాట్స్‌మెన్ల దూకుడు ఆట అని విమర్శకులు ఆరోపిస్తున్నారు. స్వదేశంలో, విదేశాల్లో జట్టు పదేపదే తక్కువ స్కోర్‌లకే ఆలౌట్ అవ్వడం, అలాగే స్థిరమైన ఫలితాలు రాకపోవడం గంభీర్ కోచింగ్ సామర్థ్యంపై సందేహాలను పెంచుతున్నాయి. టెస్ట్ క్రికెట్‌లో గంభీర్ రికార్డు అంత బాగోలేకపోయినా, వన్డే, టీ20 ఫార్మాట్‌లో మాత్రం అతని కోచింగ్ అద్భుతంగా పనిచేసింది. అతని ఆధ్వర్యంలో భారత్ కేవలం తొమ్మిది నెలల వ్యవధిలో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ టైటిళ్లను గెలుచుకుంది. ఈ టైటిల్ విజయాలు, టెస్ట్ వైఫల్యాలపై వచ్చిన విమర్శలను కొంతవరకు తగ్గించాయి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710